RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 34, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 05 - మే - 2026 , వెల రూ.5/-

# ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్..

## ఆరు దశాబ్దాల చరిత్రకు బ్రేక్




- ★ తమిళనాడు ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తున్న నటుడు విజయ్ పార్టీ
- ★ అధికారానికి చేరువలో తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- ★ ఆరు దశాబ్దాల డీఎంకే, ఏఐఏడీఎంకేల పాలనకు ముగింపు
- ★ అధికార డీఎంకేకు ఊహించని భారీ పరాజయం
- ★ కొన్ని ప్రాంతాల్లో బలపడిన ఏఐఏడీఎంకే

తిరిగెళ్లే ఐడియానే లేదు.. ఐయామ్ కమింగ్' - తన పొలిటికల్ కెరీర్‌పై హింట్ ఇస్తూ 'జననాయగన్' మూవీలో విజయ్ (ఎఱయిఖం) చెప్పిన డైలాగ్ ఇది. అన్నట్లుగానే తమిళనాడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఈ దళపతి.. ఎంట్రీతోనే ప్రజలతో 'విజిల్' వేయించారు. 'డ్యామ్ కట్టి నీటిని ఆపొచ్చు.. కానీ గాలిని ఆపలేరు' అంటూ తొలి పరీక్షలోనే 'మాస్టర్' అనిపించుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ.. 'సర్కార్'గా మారారు. తమిళ రాజకీయాలపై తలైవా 'బీస్ట్' ఇది..!

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో ఒక ఊహించని బ్లాక్‌బస్టర్... ఎవరూ అంచనా వేయని ఒక అద్భుతమైన స్క్రిప్ట్ ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాలకు పైగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాజకీయ చరిత్రను తిరగరాస్తూ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే మిగతా..2లో

## దీదీ కంచుకోటను బద్దలుకొట్టిన కమలం

15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాక్


2లో

- గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది
- పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది



# తెలుగురాష్ట్రాలపై భానుడి పంజా..!

మెండోరాలో అత్యధికంగా 46 డిగ్రీలు


అగ్నిగుండంలా రాష్ట్రం.. మరో రెండ్రోజులూ ఇదే పరిస్థితి: వాతావరణ శాఖ

వేసవి ఎండలతో రాష్ట్రం అగ్నిగుండంలా మండుతోంది. దీంతో ప్రజలు అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాష్ట్రంలోని చాలా చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలపైనే నమోదవుతున్నాయి. ఆదివారం నిజామాబాద్ జిల్లా మెండోరలో అత్యధికంగా 46 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లో భానుడు దగదగలు మండిపోతున్నాయి. రెండురాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడపలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రెంటచింతల, కర్నూలు, చిత్తూరులో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు హైదరాబాద్, నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్‌లలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఎండలు మండిపోతుండడంతో ప్రజలెవ్వరూ ఏదైనా అత్యవరమైతే తప్ప ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ బయిటకి రాకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ బయిటకి వెళ్లినా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు కేంద్రం ఆమోద ముద్ర

## టెండర్లు తెరిచి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించుకునే వీలు

- తొలుత రూ.15 వేల కోట్ల వ్యయమే అంచనా.. ఇప్పుడు రూ.9 వేల కోట్ల మేర పెంపు
- మొత్తం నిడివి 161.518 కి.మీ.. 2 ప్యాకేజీలుగా పనులు
- ఆరు వరసల రోడ్డు.. 100 నుంచి 90 మీటర్ల వెడల్పునకు అలైన్‌మెంటు తగ్గింపు
- మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐకి ఆదేశం



హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. భారీ జాప్యం తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ ఆధీనంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ) ఉత్తర భాగం బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసి, అనుమతులు మంజూరు చేసింది. మిగతా..2లో

### వంతెనలు..బ్రిడ్జిలు

ఉత్తర రింగు 9 ప్రాంతాల్లో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులను క్రాస్ చేస్తుంది. ఆ 9 ప్రాంతాల్లో ఒక్కోటి 100 నుంచి 120 ఎకరాల విస్తీర్ణంలో ఉండే భారీ ఇంటర్ ఛేంజ్ క్రాసింగ్స్ వంతెనలు నిర్మిస్తారు.

| | |
|---|---|
| పెద్ద వంతెనలు: | 44 |
| చిన్న వంతెనలు: | 127 |
| బాక్స్ కల్వర్టులు: | 1262 |
| రోడ్ ఓవర్ బ్రిడ్జులు: | 4 |
| అండర్ పాస్‌లు: | 44 |
| వెహికల్ ఓవర్‌పాస్‌లు: | 1 |
| టోల్‌ప్లాజాలు: | 9 |


2లో

## ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్

- ఎన్నికల ఫలితాలు రేవంత్, స్టాలిన్ కు చెంపపెట్టు అన్న బండి సంజయ్
- రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా
- పీఎంజే జ్యువెలరీ దుకాణంలో కాల్పుల ఘటనను ఖండించిన కేంద్ర మంత్రి

# చర్చలకు ఏపీ సీఎం సమయం ఇవ్వడం లేదు

నవలి ప్రాజెక్టుపై చర్చలకు చంద్రబాబు రావడం లేదు


తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు దాదాపు పూర్తి

మే 15న గేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం


2లో

- గేట్ల ఏర్పాటు ఖర్చును కర్ణాటక, ఏపీ పంచుకున్నాయని వెల్లడి
- బోర్డు సమావేశంలోనే నవలిపై నిర్ణయం తీసుకోవాలని స్పష్టీకరణ

## హార్మూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'.. అమెరికా భారీ ఆపరేషన్


2లో

- చిక్కుకున్న విదేశీ నౌకలను సురక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యం
- ఇది మానవతా చర్య అని, అడ్డుకుంటే తీవ్రంగా స్పందిస్తామని ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌తో సానుకూల చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్

# సర్' పేరుతో భాజపా ఓట్లు దొంగిలించింది

పశ్చిమ బెంగాల్‌లో అధికారం దిశగా బీజేపీ చారిత్రక అడుగులు

- ఓటమి అంచున ఉన్నా వెనక్కి తగ్గని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ
- కౌంటింగ్ కేంద్రాలు వీడొద్దని పార్టీ ఏజెంట్లకు వీడియో సందేశం



బీజేపీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేసిన మమత పులి పిల్లల్లా పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన దీదీ

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. మిగతా..2లో

- ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై సీఎం చంద్రబాబు స్పందన
- వికసిత భారత్ లక్ష్య సాధనకు ఈ ఫలితం మరింత బలాన్నిచ్చిందని వెల్లడి
- సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ స్ఫూర్తితో ఎన్డీయే ముందుకు సాగుతోందంటూ ప్రకటన
- యువత విశ్వసనీయత, అభివృద్ధిని కోరుకుంటున్నారని ఈ తీర్పు చాటిందని స్పష్టీకరణ
- ప్రధాని మోదీ, అమిత్ షా, ఎన్డీయే నేతలకు చంద్రబాబు అభినందనలు

# ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసమే ఎన్డీయే విజయం



అమరావతి: అసోం, బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి సాధించిన చారిత్రక విజయం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసానికి, ఆయన దార్శనికతకు అద్దం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ విజయం 'వికసిత భారత్' లక్ష్య సాధన ప్రయాణానికి మరింత బలాన్ని చేకూర్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మిగతా..2లో

## బెంగాల్ లో చారిత్రక విజయం దిశగా బీజేపీ...


2లో

### నారా లోకేశ్ స్పందన

- అసోం, బెంగాల్‌లో ఎన్డీయే విజయాలపై హర్షం
- ఇది అభివృద్ధి, స్థిరత్వానికి లభించిన ప్రజామోదం
- మోదీ దార్శనిక నాయకత్వానికి ప్రజలు ఆమోద ముద్ర వేశారు

## లిపులేఖ్‌పై మళ్లీ వివాదం.. కైలాస యాత్రపై భారత్‌కు నేపాల్ అభ్యంతరం


2లో

- మళ్లీ తెరపైకి భారత్-నేపాల్ సరిహద్దుల పంచాయితీ
- కైలాస యాత్రకు లిపులేఖ్ పాస్ వినియోగంపై భారత్‌కు నేపాల్ అభ్యంతరం
- లిపులేఖ్ తమ భూభాగమని, తమ అనుమతి

# చర్చలకు ఏపీ సీఎం సమయం ఇవ్వడం లేదు

అమరావతి: తుంగభద్ర డ్యామ్‌కు కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు పనులు దాదాపు పూర్తయ్యాయని, అయితే నవలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చల్లో జాప్యం జరుగుతోందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఆయన తుంగభద్ర డ్యామ్ వద్ద గేట్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ.. "తుంగభద్ర డ్యామ్‌కు మొత్తం 33 కొత్త గేట్లను అమర్చాం. కేవలం కొద్దిపాటి పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మే 7 నాటికి ఆ పనులను పూర్తి చేసి, మే 15న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం" అని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.54 కోట్లు ఖర్చయిందని, ఈ వ్యయాన్ని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ 64:34 నిష్పత్తిలో భరించాయని ఆయన వివరించారు. ఈ గేట్ల ఏర్పాటుతో 7.50 లక్షల మంది రైతుల ప్రయోజనాలు కాపాడినట్లు అవుతుందని అన్నారు. అనంతరం నవలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, డ్యామ్‌లో పూడికతీత అంశాలపై విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. "ఈ విషయంలో చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మాకు సమయం ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఏపీకి ఎక్కువ నీరు అందుతుండటంతో ఆయనకు ఆసక్తి లేనట్లుంది. ఈ అంశంపై ఏ నిర్ణయం తీసుకోవాలన్నా బోర్డు సమావేశంలోనే చర్చించి తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. డ్యామ్‌లో పూడిక తొలగించడం అంత సులభమైన విషయం కాదని, దానికి గ్లోబల్ టెండర్ పిలవాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త గేట్లు రాబోయే 50 ఏళ్లపాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తాయని డీకే శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం ఒక పంటను త్యాగం చేసిన రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## హర్మూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'..
# అమెరికా భారీ ఆపరేషన్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న విదేశీ వాణిజ్య నౌకలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం ఈ ఆపరేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించిన ట్రంప్ ఈ వివాదంతో ఏమాత్రం సంబంధం లేని అనేక దేశాల నౌకలు అక్కడ చిక్కుకుపోయాయని పేర్కొన్నారు. వారిని 'అమాయక బాధితులు'గా అభివర్ణించారు. ఆ నౌకల్లోని సిబ్బంది వద్ద ఆహారం, నిత్యావసరాలు అడుగంటుతున్నాయని, ఇది పూర్తిగా మానవతా దృక్పథంతో చేపడుతున్న చర్య అని వివరించారు. ఈ ఆపరేషన్‌కు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) పూర్తి మద్దతు ప్రకటించింది. గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్లు, 100కు పైగా విమానాలు, 15,000 మంది సైనికులు ఇందులో పాల్గొంటారని తెలిపింది. ఇదే సమయంలో, ఈ మానవతా సహాయక చర్యలకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు, ఇరాన్‌తో తమ ప్రతినిధులు చాలా సానుకూల చర్చలు జరుపుతున్నారని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. అయితే, కొన్ని రోజుల క్రితమే ఇరాన్ ప్రతిపాదించిన 14-సూత్రాల శాంతి ప్రణాళికను ట్రంప్ 'ఆమోదయోగ్యం కాదు' అని తోసిపుచ్చారు. తాజా పరిణామాలపై స్పందించిన ఇరాన్, హర్మూజ్ జలసంధిలో అమెరికా జోక్యాన్ని కాల్పుల విరమణ ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

## బెంగాల్ లో చారిత్రక విజయం దిశగా బీజేపీ...
### నారా లోకేశ్ స్పందన

అమరావతి: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతోంది. అసోం, పశ్చిమ బెంగాల్ లో ఎన్డీయే కూటమి విజయపథంలో దూసుకెళుతోంది. ముఖ్యంగా, బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టిస్తోంది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఎన్డీయే కూటమి విజయాల పట్ల సోషల్ మీడియాలో అభినందనలు తెలియజేశారు. "అసోం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయేకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. అభివృద్ధి, స్థిరత్వం, నిర్ణయాత్మక నాయకత్వంపై ప్రజలకు ఉన్న బలమైన విశ్వాసానికి ఈ ప్రజా తీర్పు అద్దం పడుతోంది" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. "మోదీ నాయకత్వంలో వేగంగా, పారదర్శకంగా, సమగ్రంగా అందే పాలనపై దేశ ప్రజల నమ్మకాన్ని ఈ తీర్పు మరింత బలపరిచింది. వృద్ధి, అవకాశాలు, సమ్మిళిత ప్రగతిని ఆకాంక్షించే భవిష్యత్ భారత్‌కు ఇది బలమైన ఆమోదం" అని ఆయన తన పోస్టులో వివరించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం 293 స్థానాలకు గాను... ఓట్ల లెక్కింపులో బీజేపీ 5 స్థానాల్లో విజయం నమోదు చేసింది. మరరో 191 స్థానాల్లో ముందంజలో ఉంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 2 స్థానాల్లో గెలిచింది. 91 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

# లిపులేఖ్‌పై మళ్లీ వివాదం..
# కైలాస యాత్రపై భారత్‌కు నేపాల్ అభ్యంతరం

ఢిల్లీ: కైలాస మానస సరోవర యాత్ర విషయంలో భారత్, నేపాల్ మధ్య మరోసారి సరిహద్దు వివాదం రాజుకుంది. యాత్ర కోసం ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ కనుమ మార్గాన్ని ఉపయోగించడాన్ని నేపాల్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ ప్రాంతం తమ భూభాగమని, తమ అనుమతి లేకుండా అక్కడ ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఖాట్మండూలో నేపాల్ విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.

ఏమిటీ వివాదం?

ప్రతిష్ఠాత్మకమైన కైలాస మానస సరోవర యాత్ర-2026ను జూన్ నుంచి ఆగస్టు మధ్య నిర్వహించనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. సిక్కింలోని నాథూ లా, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ అనే రెండు మార్గాల ద్వారా యాత్ర కొనసాగుతుందని తెలిపింది. ఇందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. అయితే, ఈ నిర్ణయంపై నేపాల్ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమతో సంప్రదించకుండా, తమ భూభాగంపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించింది. ఈ అంశాన్ని దౌత్య మార్గాల ద్వారా భారత్, చైనా దృష్టికి తీసుకెళ్లామని తెలిపింది.

భారత్ స్పందన

నేపాల్ అభ్యంతరాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. లిపులేఖ్ విషయంలో తమ వైఖరి స్పష్టంగా ఉందని, అందులో ఎలాంటి మార్పు లేదని తెలిపింది. 1954 నుంచి కైలాస యాత్రకు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తున్నామని, ఇది కొత్త పరిణామం కాదని పేర్కొంది. నేపాల్ ప్రాదేశిక వాదనలకు చారిత్రక ఆధారాలు లేవని, ఏకపక్షంగా సరిహద్దులను విస్తరించుకోవడం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. అయితే, సరిహద్దు వివాదాలు సహా అన్ని ద్వైపాక్షిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

నేపథ్యం

1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం కాళీ నదికి తూర్పున ఉన్న లింపియాధుర, కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తోంది. అయితే, 2020లో లిపులేఖ్ కనుమ వరకు భారత్ 80 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మించడంతో ఈ వివాదం తీవ్రస్థాయికి చేరింది. అప్పటి కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం ఈ మూడు ప్రాంతాలను తమ దేశంలో అంతర్భాగంగా చూపుతూ కొత్త రాజకీయ పటాన్ని విడుదల చేసింది. అప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతూనే ఉంది.

# ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసమే ఎన్డీయే విజయం

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే స్ఫూర్తితో దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ ఎన్నికల ఫలితాలు ఆ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాయని చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధి పట్ల ఎన్డీయేకు ఉన్న తిరుగులేని నిబద్ధతకు ప్రజలు తమ మద్దతును స్పష్టంగా తెలియజేశారని వ్యాఖ్యానించారు. దేశాన్ని ఓ అభివృద్ధి చెందిన శక్తిగా మార్చాలనే సంకల్పానికి ఈ తీర్పుతో మరింత ఊపు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ విజయం యావత్ దేశ ప్రజల విజయమని ఆయన కొనియాడారు. ఈ ఫలితాలు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చాయని చంద్రబాబు అన్నారు. నేటి యువభారతం విశ్వసనీయత, అభివృద్ధి, పౌరులతో నిజాయతీపూర్వకమైన సంబంధాలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందనే వాస్తవాన్ని ఈ తీర్పు చాటి చెప్పిందని ఆయన విశ్లేషించారు. అభివృద్ధి అజెండాకే ప్రజలు పట్టం కడతారనడానికి ఈ విజయమే నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ చారిత్రక విజయం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌లకు చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఎన్డీయే తరపున విజయం సాధిస్తున్నఅభ్యర్థులకు, అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, చారిత్రక తీర్పునిచ్చిన దేశ ప్రజలందరికీ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్

హైదరాబాద్: దేశ రాజకీయాల్లో విభజన రేఖలు గీసే ప్రయత్నం చేస్తున్న వారికి ప్రస్తుత ఎన్నికల ఫలితాలు సరైన గుణపాఠమని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ దుకాణంలో జరిగిన దోపిడీ ప్రయత్నం, కాల్పుల ఘటనలో గాయపడిన వారిని ఆయన పరామర్శించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌లకు ఈ ఫలితాలు ఒక చెంపపెట్టు వంటివని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పీఎంజే జ్యువెలరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనను ఆయన ఖండించారు. గాయపడిన సిబ్బంది ధైర్యాన్ని మెచ్చుకుంటూ, వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని యాజమాన్యాన్ని కోరారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధితులకు ధైర్యం చెప్పాల్సింది పోయి, ఇలాంటి సున్నితమైన అంశాలను కూడా కొందరు రాజకీయ కోణంలో చూడటం దురదృష్టకరమని మండిపడ్డారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారని, దోషులు తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

# దీదీ కంచుకోటను బద్దలుకొట్టిన కమలం

ఢిల్లీ: టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు.

ఎదురుదెబ్బలను విశ్లేషించుకొని..

2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో 20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపుదార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్‌స్థాయిలో 300 ఓట్లను సమీకరించగల వారికే టికెట్లు కేటాయించింది.

అమిత్ షా కనుసన్నల్లో పన్నా ప్రముఖ్ వ్యవస్థ

స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మూడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ్' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10-15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30-60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశించారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహాటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టినట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణే లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది.

స్థానిక ఎమ్మెల్యేలను టార్గెట్ చేసి..

2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

కలిసొచ్చిన మమత ఇబ్బందులు..

ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు కళ్లెం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి.

మహిళలు, యువత, రైతులే లక్ష్యంగా మేనిఫెస్టో..

పశ్చిమబెంగాల్‌లో మహిళా ఓటర్లను ఆకట్టుకొన్న పార్టీకే విజయం లభిస్తుంది. ఇప్పటికే టీఎంసీ నుంచి వారికి లక్ష్మీభాండార వంటి పలు పథకాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే తమ మ్యానిఫెస్టో లక్ష్యమంటూ భాజపా అగ్రనేత అమిత్‌షా ప్రకటించారు. అంతేకాదు, ప్రతి మహిళకు నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మమతా సర్కారు ఇస్తున్న దానికిది రెట్టింపు. గర్భిణులకు రూ.21,000, మహిళలకు ఉచిత బస్సు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్, యువతకు నెలకు రూ.3,000 భృతి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఏక మొత్తంగా రూ.15,000 మద్దతు ప్రకటించింది. వరిని క్వింటాల్ రూ.3,100కు కొనుగోలు వాగ్దానం, పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రాష్ట్ర వాటా పెంచి రైతులకు ఏటా రూ.9,000 చెల్లించేట్లు ఇచ్చిన హామీలు ఆకర్షించాయి.

ఉత్తర బెంగాల్‌పై పట్టు బిగించి..

సహజంగానే ఉత్తరబెంగాల్‌లో భాజపాకు పట్టుంది. ఇక్కడ తేయాకు తోటల సంక్షోభంతో ఇబ్బందులు పడుతున్న రాజబోంగ్షీల సమస్యలపై పార్టీ ఈసారి దృష్టిపెట్టింది. వీరి సంఖ్య 10 లక్షలకు పైగానే ఉంటుంది. ఇక్కడ 2 శాతం ఓట్లు పెరిగినా.. ఈ ప్రాంతంలో తమ సీట్లను 40కు పైగా పెంచుకొనే అవకాశాన్ని గ్రహించి వాడుకొంది. స్వయంగా అమిత్‌షా ఈ ప్రాంతంలో ప్రచారానికి వచ్చారు.

### మీకు మేమున్నాం..

శాంతిభద్రత, సరిహద్దుల రక్షణ విషయంలో భాజపా తనదైన శైలిలో ప్రచారం చేసింది. పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే 100% కంచె నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించింది. పశువుల అక్రమ రవాణా, అక్రమ చొరబాట్లను అణచివేస్తామన్న హామీలు ఓటర్లపై పనిచేశాయి.

స్థానిక నేతలే కీలకం..

పశ్చిమబెంగాల్‌లో 'బయటవారు' అన్న ముద్ర పోగొట్టుకోవడానికి భాజపా ప్రచారంలో కూడా జాగ్రత్తలు తీసుకొంది. సువేందు అధికారి, సుకాంత్ మజుందార్, దిలీప్ ఘోష్ వంటివారిని ముందుంచి ప్రచారం చేయించింది. కీలక ప్రాంతాల్లో మాత్రం కేంద్ర నేతలే ప్రచారం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రంలో ఏకంగా 66 ర్యాలీలు చేపట్టారు. ప్రధాని మోదీ 18 కార్యక్రమాల్లో, జేపీ నడ్డా 10 ర్యాలీల్లో ప్రచారాన్ని నడిపించారు.

# ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్..



తొలిసారి ఎన్నికల బరిలోకి దిగి, అధికారాన్ని కైవసం చేసుకునే అంచున నిలిచి, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

వ్యూహాలు.. ఫలితాలు

2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మధ్యాహ్నం 1 గంట సమయానికి టీవీకే రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు గానూ 107 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మేజిక్ ఫిగర్‌కు కేవలం 11 సీట్ల దూరంలో నిలిచింది. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ద్రవిడ దిగ్గజాల మధ్య నూతన శక్తిగా బరిలోకి దిగిన టీవీకే, అందరి అంచనాలను తలకిందులు చేసింది. 1962లో కె. కామరాజ్ నేతృత్వంలోని కాంగ్రెస్ తర్వాత తమిళనాడులో ఒక ద్రవిడేతర పార్టీ అధికారం చేపట్టడం ఇదే ప్రథమం కానుంది.

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఈ ఎన్నికల్లో ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. అయితే, ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయం లేదనుకున్న ఓటర్లకు విజయ్ ఒక కొత్త 'ఎంపిక'ను అందించారు. పెరియార్ సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని తన ప్రచారంలో జోడించి, డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై, ఏఐఏడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీఆర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని చెప్పడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు.

డీఎంకేకు కోలుకోలేని దెబ్బ

ఈ ఫలితాలు డీఎంకేకు కోలుకోలేని దెబ్బ. వరుస విజయాలతో దూకుడు మీద ఉన్న స్టాలిన్ పార్టీకి ఇది ఊహించని పరాజయం. 2011లో జయలలిత చేతిలో ఓటమి తర్వాత డీఎంకే పదేళ్ల పాటు రాజకీయంగా ఇబ్బందులు పడింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఏఐఏడీఎంకేకు పునరుజ్జీవం

మరోవైపు ఈ ఎన్నికల ఫలితాలు ఏఐఏడీఎంకేకు ఒకరకంగా పునరుజ్జీవం లాంటివి. నాయకత్వ లేమి, ముఖ్య నేతలు పార్టీని వీడటంతో బలహీనపడిందని భావించినప్పటికీ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో పట్టు నిలుపుకొని ఆశ్చర్యపరిచింది. ఓటమి పాలైనా, పార్టీ పునర్నిర్మాణానికి ఈ ఫలితాలు ఒక బలమైన పునాది వేశాయని చెప్పవచ్చు. మొత్తం మీద ఈ ఎన్నికలు తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి.

రెండేళ్ల క్రితం 2024 ఫిబ్రవరిలో 'తమిళగ వెట్రి కళగం' పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభించారు విజయ్. 'రాజకీయాలంటే కేవలం నాకు మరో వృత్తి కాదు. ప్రజలకు సేవ చేసే పవిత్రమైన పని ఇది. రాజకీయాలు నాకు హాబీ కాదు. నా తపన' అంటూ ప్రజల మనసులో నాటుకుపోయే ప్రారంభ ప్రసంగంలోనే తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పారీ నటుడు. అదే రోజు సినిమాల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు ప్రకటించడం మరింత ఆకర్షించింది. 'జననాయగన్' తన చివరి సినిమా అని, ఆ తర్వాత పూర్తి జీవితం రాజకీయాలకే అంకితమని నాడు విజయ్ వెల్లడించారు. జన్ జీలో విజయ్‌కి మంచి ఫాలోయింగ్ ఉంది. దాన్ని అందిపుచ్చుకున్న ఈ నటుడు.. తాజా ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తుపెట్టుకోనని చెప్పి యువతకు 'గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)'గా కన్పించారు.

ఫ్యాన్స్ 'పులి'..

వాస్తవానికి రాజకీయాల్లోకి వచ్చేందుకు విజయ్ చాలా ఏళ్ల నుంచే ప్రయత్నించారు. 2009లో దాదాపు 85వేల మంది ఉన్న తన ఫ్యాన్ క్లబ్‌లను 'విజయ్ మక్కల్ ఇయక్కమ్ (వీఎంఐ)' పేరుతో సంక్షేమ సంఘంగా ఏకీకృతం చేశారు. తొలినాళ్లలో సామాజిక సేవ వేదికగా ఉన్న 'వీఎంఐ'.. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమికి మద్దతిచ్చింది. దీంతో విజయ్ రాజకీయ ఆకాంక్ష తొలిసారి బయటపడినట్లయ్యింది. 2020లో ఈ 'వీఎంఐ'ని విజయ్ తండ్రి రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయించారు. అయితే, దీన్ని విజయ్ నాడు బహిరంగంగానే తోసిపుచ్చారు. కొంతకాలం దీనిపై న్యాయపోరాటం చేసిన తర్వాత.. ఆల్ ఇండియా తళపతి విజయ్ మక్కల్ ఇయక్కమ్ పేరుతో రిజిస్టరైన పార్టీ రద్దయ్యింది. ఏడాది తర్వాత ఈ పార్టీకి చెందిన క్యాడర్.. తమిళనాడు స్థానిక ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయగా.. 169 స్థానాలకు గానూ 115 చోట్ల విజయం సాధించింది. ఆ తర్వాత నుంచి విజయ్ రాజకీయ కెరీర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టారని సన్నిహిత వర్గాలు చెబుతుంటాయి. రాజకీయాల్లోకి రాకముందు నుంచే.. విజయ్ చాలాసార్లు సామాజిక అంశాలపై తన గళాన్ని వినిపించారు. 2017లో 'నీట్' వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొన్నారు. శ్రీలంక తమిళులకు మద్దతుగా నాగపట్టిణం మత్స్యకారులను కలవడం 2011లో చర్చనీయాంశమైంది.

వివాదాల 'కత్తి'..

రాజకీయాల్లో విజయ్ ప్రయాణం నల్లేరుపై నడకేం కాదు. ఆరంభంలోనే ఆయనను వివాదాలు చుట్టుముట్టాయి. గతేడాది సెప్టెంబరులో కరూర్‌లో ఆయన ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41మంది మృతి చెందడంతో ఆ ఘటన చెరగని మచ్చలా మారింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత కోర్టును ఆశ్రయించడం సంచలనం సృష్టించింది. ఆ సమయంలో నటుడిపై ఆమె చేసిన ఆరోపణలు ఎన్నికల వేళ ప్రత్యర్థులకు అస్త్రంగా మారాయి. ఇక, ఆయన చివరి సినిమా 'జననాయగన్' విడుదలకు సెన్సార్ బోర్డు బ్రేక్ వేయడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. అయితే, వివాదాలపై విజయ్ స్పందించిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. ప్రత్యర్థులపై పదునైన విమర్శలకు బదులు.. తన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన ముందుకెళ్లారు.

హామీ 'అదిరింది'..

ఇక, మహిళలు, యువతను ఆకట్టుకునేలా రూపొందించిన టీవీకే మ్యానిఫెస్టో కూడా విజయ్‌కి కలిసొచ్చింది. డీజిల్‌పై సబ్సిడీ, బీమా, మత్స్యకారులకు రిలీఫ్ ఫండ్ వంటివి ఓటర్లను దగ్గరకు చేర్చాయి. యువత కోసం రూ.25లక్షల వరకు విద్యా రుణాలు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఏడాదికి ఆరు ఉచిత సిలిండర్లు, అమ్మాయిలకు పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం వంటి హామీలు పనిచేశాయి. తన పార్టీ తొలి మహా సభలోనే 'కులగణన'పై విజయ్ ఇచ్చిన హామీ, డీఎంకే అవినీతి పాలనను ఎండగట్టడం వంటివి ఓటర్లను బాగా ఆకర్షించాయి.

అయ్యారు మరో 'ఎంజీఆర్'..

తమిళనాట సినీతారలను ఎంతగా ఆదరిస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎంజీఆర్, అన్నాదురై, జయలలిత వంటి వారు రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఇప్పుడు విజయ్ గెలుపుతో తమిళ ప్రజల అభిమానం మరోసారి రుజువైనట్లయ్యింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో డీఎంకేనే మరోసారి అధికారంలోకి వస్తుందని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఒక్క సర్వే మాత్రం విజయ్ విజయం సాధిస్తారని ఊహించింది. ఆయన 'మరో ఎంజీఆర్' అవుతారని చెప్పింది. అన్నట్లుగా నేటి ఫలితాల్లో టీవీకే హవా ప్రదర్శించింది.

## రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు
# కేంద్రం ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి

దీంతో దాదాపు 8 నెలలుగా పెండింగులో ఉన్న టెండర్లను తెరిచేందుకు మార్గం సుగమం అయ్యింది. భూసేకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ, రోడ్డు నిర్మాణానికి వీలుగా ఎలాంటి పురోగతి లేక ప్రాజెక్టు దాదాపు ఏడాదిగా పెండింగులో ఉంది.

భారీగా పెరిగిన బడ్జెట్

తొలుత రూ.15 వేల కోట్లతో 161.518 కి.మీ. నిడివితో ఉత్తర భాగాన్ని నిర్మించనున్నట్టు అంచనాలు రూపొందించినప్పటికీ, తాజాగా పీపీపీఏసీ ఏకంగా రూ.23,935.60 కోట్ల బడ్జెట్‌కు ఆమోద ముద్ర వేసింది. అంటే అంచనాలు దాదాపు రూ.9 వేల కోట్ల మేర పెరిగిపోయాయి. కాగా మూడేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. ఒకవేళ జాప్యం జరిగితే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన పరిశీలిస్తే దక్షిణ భాగం నిర్మాణానికి రూ.35 వేల కోట్ల వ్యయమయ్యే అవకాశం కన్పిస్తోంది. దక్షిణ భాగం విషయంలో ఇంకా అలైన్‌మెంటు కూడా ఖరారు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం 208 కి.మీ.తో ఓ అలైన్‌మెంటును రూపొందించినా, ఎన్‌హెచ్‌ఏఐ దాన్ని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అది ఖరారై డీపీఆర్ సిద్ధమైతే వ్యయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఉత్తర భాగం రెండు ప్యాకేజీలుగా..

ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం మొత్తం నిడివి161.518 కి.మీ.లు. తొలుత 8 వరసలతో నిర్మించాలని భావించినప్పటికీ, 6 వరసలకే ప్రస్తుతం కేంద్రం పరిమితం చేసింది. దీనిని రెండు ప్యాకేజీల్లో నిర్మించనున్నారు. ప్యాకేజీ--1 కింద సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు (83.518 కి.మీ) నిర్మిస్తారు. ప్యాకేజీ--2 కింద ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి--భువనగిరి జిల్లా తంగేడ్‌పల్లి గ్రామం వరకు (78 కి.మీ.లు) వరకు నిర్మిస్తారు.

90 మీటర్ల వెడల్పే..

తొలుత 8 వరసల రోడ్డుగా ప్రతిపాదించడంతో ఎన్‌హెచ్‌ఏఐ 100 మీటర్ల వెడల్పుతో అలైన్‌మెంటును రూపొందించి, 1,933 హెక్టార్ల భూమి కావాలని ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు భూమిని అప్పగించింది. తర్వాత రోడ్డును 6 వరసలకే కుదించటంతో, ఇప్పుడు 90 మీటర్ల వెడల్పు అలైన్‌మెంటు సరిపోతుందని కేంద్రం తేచ్చింది. మిగిలే 10 మీటర్ల అలైన్‌మెంటు భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ వినియోగానికి అప్పగించాలని నిర్ణయించింది.

హైబ్రిడ్ యాన్యూటీ మోడల్

ఉత్తర భాగం కోసం పీపీపీ, బీఓటీ నిర్మాణ పద్ధతులను పరిశీలించి చివరకు హైబ్రిడ్ యాన్యూటీ మోడల్‌ను ఎంపిక చేశారు. కేంద్రం 40% నిధులు నిర్మాణ సంస్థకు చెల్లించనుండగా, 60% నిధులను నిర్మాణ సంస్థ సమకూర్చుకోనుంది. నిర్మాణ సంస్థతో 15 ఏళ్ల కాలానికి ఎన్‌హెచ్‌ఏఐ ఒప్పందం చేసుకుంటుంది. ఆ సంస్థ ఖర్చు చేసిన 60% నిధులను వడ్డీతో సహా వాయిదాల పద్ధతిలో చెల్లిస్తుంది. 15 ఏళ్ల వరకు రోడ్డు నిర్వహణ బాధ్యత నిర్మాణ సంస్థదే.

## సర్' పేరుతో భాజపా
# ఓట్లు దొంగిలించింది

మొదటి పేజి తరువాయి



స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండగా, 15 ఏళ్ల సుదీర్ఘ పాలన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఓటమి అంచున నిలిచింది. ఈ కీలక తరుణంలో టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలకు కీలక సందేశం ఇచ్చారు. ఓటమిని అంగీకరించకుండా, చివరి వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఒక వీడియో సందేశంలో దీదీ మాట్లాడుతూ... పార్టీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. "ఇది బీజేపీ పన్నిన కుట్ర. మొదటి రెండు మూడు రౌండ్లలో వారి ఫలితాలు ముందుగా, మనవి తర్వాత చూపిస్తారని నేను నిన్నటి నుంచే చెబుతున్నాను. సుమారు 100 చోట్ల రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ఆపేశారు. కల్యాణిలో 7 ఈవీఎంలలో తేడాలు కనిపించాయి" అని ఆమె ఆరోపించారు. కేంద్ర బలగాలను ఉపయోగించి బీజేపీ తమ పార్టీపై దౌర్జన్యానికి పాల్పడుతోందని మమత తీవ్ర విమర్శలు చేశారు. "కేంద్ర బలగాలను అడ్డుపెట్టుకుని టీఎంసీ కార్యాలయాలను ధ్వంసం చేస్తున్నారు, బలవంతంగా ఆక్రమించుకుంటున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్లు కొల్లగొట్టి సీట్లు గెలవాలని చూశారు. అయినప్పటికీ మేము 70-100 సీట్లలో ఆధిక్యంలో ఉన్నాం. కానీ, ఆ వార్తలను బయటకు రానీయడం లేదు. పూర్తిగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు" అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, కేంద్ర బలగాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర పోలీసులు కూడా వారికి పూర్తిగా లొంగిపోయి పనిచేస్తున్నారని మమత ఆరోపించారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి.. "ఎవరూ నిరాశ చెందవద్దు. సూర్యాస్తమయం తర్వాత మీరు గెలుస్తారని నేను చెప్పాను. ఇంకా 14 నుంచి 18 రౌండ్ల కౌంటింగ్ మిగిలి ఉంది. వేచి చూడండి. మేము మీతో ఉన్నాం. పులి పిల్లల్లా పోరాడండి" అంటూ వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

## టాప్ మార్కులతో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు

**కోహిత 590/600తో అగ్రస్థానం**



హైదరాబాద్, చింతల్ బ్రాంచ్ :: పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్, చింతల్ బ్రాంచ్ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా విశేష విజయాన్ని సాధించి తమ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ ఫలితాల్లో కోహిత 590/600 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, రాహశ్రీ 589 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. సౌమిక, వెన్నెలలు తలా 585 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా 580కి పైగా 7 మంది, 570కి పైగా 22 మంది, 560కి పైగా 43 మంది, 550కి పైగా 60 మంది, 540కి పైగా 76 మంది, 500కి పైగా మొత్తం 135 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏజీఎం శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ కష్టం ఎప్పుడూ వృథా కాదని, నిరంతర శ్రమతో విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల ప్రణాళికల వల్లే తమ పిల్లలు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, కోఆర్డినేటర్లు మురళీకృష్ణ, వెంకట శివ, డీన్ సైదులు, ఇన్‌చార్జ్‌లు అంజలీదేవి, అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జి లావణ్యతో పాటు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటని కొనలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**: బిఆర్ ఎస్, సిపిఎం నేతలు**



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం పాతర్లపాడు లో ఘోర అగ్ని ప్రమాదం కారణంగా 80 ఎకరాలు పంట కాలిపోయింది, వందల గొర్రెలు సజీవ దహనమయ్యాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి మధిర అసెంబ్లీ నియోజకవర్గం లో 80 ఎకరాలు పంట, వందల గొర్రెలు అగ్ని ప్రమాదంలో కాలిపోయి,నష్టం జరిగిన పట్టించుకునే నాథుడే లేడు. ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే పరిపాలనలో ఇటీవల ప్రమాదం జరిగితే ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేడు మరి ఇంత దారుణమా అని బిఆర్ ఎస్, సిపిఎం నేతలు ప్రశ్నించారు. రైతులు పండించిన మొక్కజొన్న పంట కాటాలు వేసిన బస్తాలతో సహా 80 ఎకరాలు, సుమారు 100 గొర్రెలు కాలిపోయాయి. అబద్ధాలుచెప్పి అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదం జరిగితే కనీసం స్పందన లేదు అని తెలిపారు. పంట నష్టాన్ని, చనిపోయిన గొర్రెలను పరిశీలించి ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే ఆదుకోవాలని కోరిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అగ్ని ప్రమాదం ద్వారా 80 ఎకరాలు మొక్కజొన్న పంట నష్టం, 100ల సంఖ్యలో గొర్రెలు కాలిపోవడం జరిగింది.



రైతులను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వామపక్ష సిపిఎం పార్టీ నాయకులతో కలిసి నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది, అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర తో మాట్లాడి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్న కనీసం స్పందించని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, బిఆర్ ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పెనుగోటి రత్నాకర్, గడ్డం శ్రీనివాస్,సామినేని అప్పారావు, వంకాయలపాటి లచ్చయ్య, మన్ని కృష్ణప్రసాద్, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకట్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతాంగం కష్టాలకు కారకుడు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కే

**- ఆర్థిక మంత్రి ఇలాకాలో రైతులు అవస్థలు**

**- మొక్కజొన్న రైతులకు నిధులు విడుదలలో భట్టి మొండి చెయ్యి**

**- చింతకాని మండలం పాతర్లపాడు లో అగ్ని ప్రమాద పంట పొలాలు పరిశీలించిన ఖమ్మం జిల్లా తెలుగుదేశం నేతలు**



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో రైతాంగం కష్టాలకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కారణమని ఖమ్మం జిల్లా సీనియర్ తెలుగుదేశం నాయకులు మందడపు సుధాకర్ తీవ్ర విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న పంట పొలాలు ధాన్యం బస్తాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నేత మందడపు సుధాకర్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సొంత ఇలాకాలో రైతులు అవస్థలు పడుతున్నా పట్టింపు లేనట్టుగా ఉన్నారనీ కాంగ్రెస్ పార్టీలో అధిపత్యం కోసం రైతులకు చెల్లించాల్సిన ధాన్యం మొక్కజొన్న నిధులు విడుదల చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం కష్టాలకు భట్టి విక్రమార్క కారణమని విమర్శించారు. అగ్ని ప్రమాదంలో పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని అగ్ని ప్రమాదంలో గొర్రెలు మృతి చెందగా గొర్రెల



కాపరులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పొలాల్లో ఉన్న మొక్కజొన్న బస్తాలు కొనుగోళ్లు జరిపి వెంటనే గోడౌన్స్ కు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీను, నాయకులు తాళ్లూరి రాము, వెల్లంకి నరసింహారావు, బండి ప్రసాద్, కూచిపూడి సతీష్, ముప్పాళ్ల కోటయ్య, మండేపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ముంగిట ఎంపీ వరాల జల్లు

**- ప్రజల దాహార్తి తీర్చేందుకు 43 చేతిపంపుల ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శ్రీకారం**

**- రూ. 34.40 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు**

**- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.34.40 లక్షలతో కొత్త చేతిపంపుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది మార్చిలోనే పలుచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయించగా 2025-26 ఆర్థిక సంవత్సర నిధులతోనే సత్తుపల్లి, మధిర, పాలేరు, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 20 మండలాల్లో ఈ పనులను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

- మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా ఉభయ జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 మండలాల్లో చేతిపంపుల ఏర్పాటు పనులను చేపట్టనున్నారు. ఏన్కూరు మండలంలో అత్యధికంగా 6 చేతిపంపుల కోసం రూ.4.80 లక్షలు మంజూరు చేయగా, లక్ష్మీదేవిపల్లి మండలంలో 5 చేతిపంపుల కోసం రూ. 4 లక్షల నిధులను కేటాయించారు. సింగరేణి మండలంలో 4 పంపులకు రూ. 3.20 లక్షలు, చంచుపల్లి, సుజాతానగర్, అశ్వారావుపేట మండలాల్లో 3 చేతిపంపుల చొప్పున ఒక్కో మండలానికి రూ.2.40 లక్షల నిధులు అందనున్నాయి. అదేవిధంగా వైరా, బోనకల్, మధిర, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఒక్కో మండలంలో రెండేసి చేతిపంపుల చొప్పున రూ. 1.60 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇక కొణిజర్ల, ముదిగొండ, తల్లాడ, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, కల్లూరు, కొత్తగూడెం, చంద్రుగొండ మండలాల్లో ఒక్కో చేతిపంపు ఏర్పాటుకు రూ. 80 వేల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధులన్నీ కూడా గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యూఎస్) ద్వారా ఖర్చు చేయనున్నారు.

### యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి : ఎంపీ రఘురాం రెడ్డి

ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 43 పనులకు వెంటనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పరీక్ష "నీట్ " గా జరగలేదా

స్టడీ సర్కిల్ నిర్వాహకుల చేతి వాటం --- గత నాలుగు, అయిదు సంవత్సరాలుగా ఇదే తంతు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచవ్యాప్తంగా మన దేశంతో పాటుగా యునైటెడ్ అరబ్బ ఎమిరేట్స్ (యు ఏ ఈ) ,ఖతార్, కువైట్,ఒమన్, సౌదీ అరేబియా, బహ్రైన్, సింగపూర్, మలేషియా, శ్రీలంక, థాయిలాండ్ మరియు నైజీరియా వంటి 12 దేశాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 3 ఆదివారం జరిగిన నీట్-2026 పరీక్షలో ఎన్నో అవతవకలు జరిగినట్టు సాక్షాత్తు నీట్ పరీక్ష రాసిన అభ్యర్థులే మీడియాతో వాపోతున్నారు. ఖమ్మంలో కొన్ని సెంటర్లలో అకాడమీ నిర్వాహకులే స్వయంగా పరీక్షకు హాజరై వారి సబ్జెక్టుకు సంబంధించిన సమాధానాలు పూర్తి చేసి కేవలం ఆప్షన్లు తయారు చేసి తమ సంస్థకు చెందిన అభ్యర్థులకు స్లిప్పుల రూపంలో అందిస్తుండటం. అది గమనించిన ఇన్విజిలేటర్లు సైతం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ద్వారా మిగిలిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే నిర్వాహకులు మిన్నకుండటం సబబేనా అంటూ నీట్ పరీక్షకు హాజరైన సహచర విద్యార్థులు మీడియా ముఖంగా నిర్వాహకులని నిలదీస్తున్నారు. ఖమ్మంలో నీట్ కోచింగ్ లో మాకు తిరుగులేదు అని బీరాలు పలికే ఒక ప్రముఖ విద్యాసంస్థ వారి యొక్క అధ్యాపకులను నీట్ అభ్యర్థులుగా ప్రత్యక్షంగా రంగంలోకి దింపి వారి వారి సబ్జెక్టుల్లో ఆప్షన్లను ప్రిపేర్ చేసి స్లిప్పుల రూపంలో విద్యార్థులకు అందించి మార్కులు అక్రమంగా సాధిస్తున్నట్టు మిగతా విద్యార్థులు మీడియా ముందు వాపోయారు. ఈ సందర్భంగా వారు ఆవేదనతో తమ తమ అభిప్రాయాలను పంచుకొంటూ జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు. ఇది కేవలం ఈ ఒక్క సంవత్సరమే జరిగింది కాదు, గత నాలుగైదు ఏళ్లుగా సాగుతున్న తతంగమే అంటూ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొంటున్న విద్యార్థులు నిట్టూరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి మెడికల్ సీట్ల ఎంపిక కోసం జరిగే ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షను నీట్ గా నిర్వహిస్తారని ఎంతో మందికి కలగా మారిన మెడికల్ సీట్లను అక్రమార్కుల చెర నుండి కాపాడతారని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్త కంఠంతో నినదిస్తున్నారు.

## మానసిక ప్రశాంతత కు నవ్వే దివ్య ఔషధం

**- విజ్ఞాన్ లో ప్రపంచ నవ్వుల దినోత్సవం**




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మానసిక ప్రశాంతత కు నవ్వే దివ్య ఔషధం అని, నవ్వు ఆనందాన్ని ఇస్తుందని, ఆరోగ్యం ఆరోగ్య ప్రదాయిని అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని విజ్ఞాన్ విద్యాసంస్థలో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భం గా సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ నవ్వు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. ఒత్తిడిలేకుండా ఉండాలంటే మనసారా నవ్వాలని తద్వారా మానసిక ప్రశాంతత పొందాలని ఆయన స్పష్టం చేశారు. నేటి యాంత్రికయుగం లో నవ్వు కనుమరుగైపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రపంచవ్యాప్తంగా నవ్వుల దినోత్సవం జరుపుకుంటున్నారంటే నవ్వుకు గల ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఒత్తిడి వల్ల వ్యక్తులమధ్య ఆత్మీయత లోపిస్తోందని, మానవ సంబంధాలు మృగ్యమై పోతున్నాయని పేర్కొన్నారు. సమస్యలను అధిగమిస్తూ, ఒత్తిడులను దూరం చేసుకుంటూ ఆత్మస్థైర్యం తో ముందడుగు వేయాలంటే హాయిగా నవ్వాలని, అందర్నీ నవ్వించాలని, శారీరక మానసిక రుగ్మతలు దరిచేరకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. సాహితీ కళా రంగాల్లో హాస్యరసానికి పెద్దపీటా వేశారని తెలుపుతూ నవ్వటం వల్ల ముఖకండరాలుఉత్తేజపడి నాడీ మండలం చైతన్యవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశం " నవ్వండి, నవ్వించండి " అనే నినాదం తో ముగిసింది.

## పరిగిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ కాంగ్రెస్‌లో చేరిన మొహమ్మద్ అజీమ్



వికారాబాద్ మే 04 నేటి శుభోదయ :పూడూరు మండలం చెంగోముల్ గ్రామానికి చెందిన మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మొహమ్మద్ అజీమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మకం వ్యక్తం చేశారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రామ్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచేందుకు కాంగ్రెస్‌లో చేరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు అమ్రాది శ్రీనివాస్ గుప్తా, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**-సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కృష్ణ.**



ఏన్కూర్, నేటి శుభోదయ::వేసవికాలంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మంకని కృష్ణ కోరారు. సోమవారం మంకెన కృష్ణ ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మండల కేంద్రంలో గత వారం రోజులుగా గ్రామపంచాయతీ అధికారులు మంచినీటిని రోజు విడిచి రోజు మంచినీటిని వదులుతున్నారు. దీనివల్ల గ్రామ ప్రజలు తాగునీరు, ఇతర పనులకు మంచినీటి వాడకం కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు.

## పంట కొనే దిక్కు లేక కన్నీరు పెడుతున్న రైతులు

**రాస్తా రోకో నిర్వహించిన అన్న దాతలు.రాత్రంతా కల్లాల వద్దే జాగారం**



తిరుమలాయపాలెం/ మే 03/నేటి శుభోదయ: తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో రైతులు పంటలు తక్షణమే కొనాలని రోడ్డు ఎక్కారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సోమవారం నాడు ఆందోళనకు దిగారు. గంటన్నరసేపు రాస్తారోకో నిర్వహించారు భారీ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగినది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కురుస్తున్నా కాల వర్షాలకు రైతన్నలు పండించిన పంట నీటి పాలవుతుందని నెలలు తరబడి శ్రమించి చేతికి వచ్చిన వరి మొక్కజొన్న దిగుబడులు ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేయకపోవడంతో కల్లాల వద్ద తడిసి ముద్దవుతున్నాయని పేరుకే కేంద్రాలు ఉన్న అన్ని ఆటంకాలే ప్రభుత్వం ఆర్భాటంగా ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని రైతు నాయకులు ఆరోపించారు మండలంలో దాదాపు ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలపొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కురుస్తున్న అకాల వర్షాలకు రైతన్నలు పండించిన పంట నీటిపాలవుతోంది. నెలల తరబడి శ్రమించి చేతికి తెచ్చిన వరి, మొక్కజొన్న దిగుబడులు ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు చేయకపోవడంతో కల్లాల వద్దే తడిసి ముద్దవుతున్నాయి. పేరుకే కేంద్రాలు.. అన్నీ ఆటంకాలే! తిరుమలాయపాలెం మండలంలోని దాదాపు ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కొనుగోళ్లలో జాప్యం: ధాన్యం ఆరబెట్టి సిద్ధంగా ఉంచినా, అధికారులు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. వరద పాలు: ఆకాశం మేఘావృతమై వర్షం కురుస్తుండటంతో, కల్లాల్లో ఉన్న ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోతోంది. మరికొన్ని చోట్ల ధాన్యం మొలకలు వస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కాపలాగా అన్నదాత: అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి తడిచిన ధాన్యంపై పరదాలు కప్పి, రాత్రంతా కల్లాల వద్దే జాగారం చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం. తీరా పంట చేతికొచ్చేసరికి ఐకేపీ కేంద్రాల్లో కొనే నాథుడే లేడు. వర్షం వస్తే మా కష్టమంతా నీళ్లలో పోతోంది. మమ్మల్ని ఆదుకునే వారు లేరా" అని స్థానిక రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రైతుల విన్నపం "ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, తక్షణమే స్పందించి తడిచిన ధాన్యాన్ని కూడా నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి" అని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అన్నదాతల కష్టాన్ని గుర్తించి, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోతే, రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న పోలీసులు అధికారులు సంఘటన



స్థలానికి చేరుకుని రైతు నాయకులతో మాట్లాడారు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫోన్లో రైతులతో మాట్లాడారు పంటలను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు టిఆర్ఎస్ మండల నాయకులు ధనంజయ్, చామకూరి రాజ్కుమార్, జక్కుల వీరన్న, గుంటి పుల్లయ్య,చిర్రా కృష్ణయ్య, వార్డు సభ్యులు రెడ్డి మల్ల నరేందర్, పులుగుజ్జ ఉపేంద్రమ్మ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేద డాక్టర్ ని వెంటనే నిమించాలి

**పది ఏళ్లుగా ఖాళీ కుర్చీ ఆయుర్వేద వైద్యం లేక 20 గ్రామాల ప్రజల ఆవేదన ప్రజావాణిలోఎంపీడీఓ కు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్**

తిరుమలాయపాలెం/ మే 04/న్యూస్ :తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యానికి గదులు ఉన్నప్పటికీ వైద్యుడు లేక కుర్చీ ఖాళీగానే ఉండటం పరిస్థితి దారుణంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్య సేవలు నిలిచిపోవడంతో చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్యం కొరకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు పదేళ్ల క్రితం ఉన్న ఆయుర్వేద వైద్యుడు బదిలీ అయినప్పటి నుంచి ఆ పోస్టును అధికారులు భర్తీ చేయకపోవడం గమనార్హం ఈ నేపథ్యంలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో తహసిల్దార్ , ఎంపీడీవో, ఉన్నతాధికారుల సమక్షంలో సుబ్లేడు గ్రామ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ వినతి పత్రాన్ని అందజేశారు వెంటనే స్పందించి ఆయుర్వేద వైద్యుని నియమించి ప్రజలకు అందుబాటులో వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



## బోయిని పేట లో నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు

**మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో**



మంథని, మే-04,నేటి శుభోదయ:వేసవి కాలము దృష్ట్యా నీటి యేదడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని బోయిని పేట లో లక్ష్మి దేవర దేవాలయం వద్ద సింటెక్స్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత నిర్వహించారు.తదుపరి మున్సిపల్ చైర్మన్ను స్థానిక కౌన్సిలర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వేసవి కాలములో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగింది, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధి దారునకి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో కాంగ్రెస్ ఘన విజయం వెనుక రేవంత్ రెడ్డి, పొంగులేటి కృషి ఎంతో వుంది

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 04,( నేటి శుభోదయ),ఇటీవల కేరళ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం వల్లనే కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల కొత్వాల హర్షం తెలిపారు. ఎన్నికల ప్రచారం నిర్వహించి ఘన విజయంలో పాలుపంచుకున్న రేవంత్ రెడ్డి, పొంగులేటి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కేరళ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారనటానికి కేరళ విజయం నిదర్శనమని అన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకె మద్దతు తెలుపుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అనీ,దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నిక అవ్వడం ఖాయంఅనీ కొత్వాల అన్నారు.

## రామప్రభు ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




మియాపూర్ నేటి శుభోదయ .. :అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ లో రెండు ప్రదేశాలలో గురునాదం చెరువు వద్ద అంగారా రెస్టారెంట్ ఎదురుగా చలివేంద్రాల కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది.ఈ సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు శీతల పానీయాలు మజ్జిగ, రాగి జావ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చి వారికి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, గంగాధర్, రఘునందన్ రెడ్డి, వినోద్, సుధీర్ కుమార్, మోహన్, ఉదయ్,బాబ్జీ, గిరి, వెంకటేశ్వర్లు, దయాకర్, సోమేశ్వర్, సాంబయ్య, రాజు ,రవి,సుప్రజ,లక్ష్మయ్య, శ్రీరాములు, కాంతయ్య, కృష్ణమూర్తి, ఖాజా తదితరులు కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

**: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్




డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, డివిజనల్ స్థాయి అధికారులందరూ తమ తమ డివిజన్లలో తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, అందిన ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్లో అప్లోడ్ చేసిన తర్వాత 30 రోజులలోపు పరిష్కరించాలని, ఏవైనా కారణాల వల్ల ఆలస్యం అయితే వాటిని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపైమొత్తం(134) ఫిర్యాదులు అందాయని, అందులో కలెక్టరేట్ కు 57 ఫిర్యాదులు , సంగారెడ్డి డివిజన్ కు 29, ఆందోల్ కు 02, నారాయణఖేడ్ కు 24, జహీరాబాద్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బండి కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం

**- నంది అవార్డు ప్రదానం చేసిన మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారధి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

### - గుర్తించిన సంస్థ మొగిలి ఎంటర్టైన్మెంట్స్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్ధంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతస్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పేర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

**- సంతాప సభలో రాంనారాయణ**




ఖమ్మం, నేటి శుభోదయ :::జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్లూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాంనారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నాయకులు ఎస్ కె మోహినుద్దీన్, మాధవరావు యెగినాటి, టిజెఎఫ్ నాయకులు గుద్దేటి రమేష్ బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్థనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:. స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.శనగ పంటను తెచ్చి నెలరోజులు అయినా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా సక్రమంగా అందడం లేదని, అన్ని పంటలు కొంటామని చెప్పి రైతులను మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు అందించామని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఏ పంట కూడా సక్రమంగా కొనుగోలు చేయడం లేదని, 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు పూర్తిగా ప్రారంభం కాలేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సివిల్ సప్లై కార్పొరేషన్లో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అందుకే కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు.సీఎం, మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించలేదని ప్రశ్నించిన కేటీఆర్, సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, హార్ట్ స్ట్రోక్లతో రైతులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో ప్రభుత్వానికి రైతులపై ఉన్న ప్రేమ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని వ్యాఖ్యానించారు.రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని, అవసరమైతే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు. వసరమైతే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు.

## భారతీయ జనతా పార్టీ పశ్చిమబెంగాల్ పుదుచ్చేరి మరియు అస్సాం రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడంతో బిజెపి సదాశివపేట మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో

**టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ టీ.ఎం.సి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి బిజెపి నాయకత్వాన్ని స్వీకరించిందని అలాగే మమతా బెనర్జీ యొక్క అరాచక ప్రభుత్వాన్ని 2/3 మెజారిటీతో ప్రజలు ఓడించారని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు భద్రంగా ఉన్నామన్న భావంతో బిజెపికి ఓటు వేస్తున్నారని భారతదేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయం అన్నారు మహిళా రిజర్వేషన్



బిల్లును వ్యతిరేకించిన ఇండి గ్రూప్ సభ్యులు డిఎంకె, టీఎంసీ మరియు లెఫ్ట్ పార్టీలు ఘోరంగా ఓటమిపాలయ్యాయని రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తామని అన్నారు. తర్వాత మే 10న జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బహిరంగ సమావేశానికి పోలింగ్ బూత్ వారీగా బయలుదేరి వారి సంఖ్యను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరు సంగమేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, పట్టణ బీజేపీ ఇన్చార్జి కె శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి హోసన్న గారి శ్రీశైలం, కూర్చుని సతీష్,నేనావత్ పురం సింగ్, ఉల్లిగడ్డల నాగన్న, శ్రీకాంత్ రాజ్ ,జి శివలింగం, నవీన్, కుమార్, ధారా రాజేష్, సిహెచ్ శ్రీనివాస్, విక్రం రెడ్డి, ప్రవీణ్,సాంబశివ,గణపురం శేఖర్, శివ,హరికృష్ణ,పవన్ మరియు వరుణ్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును కలిసి సన్మానించిన సర్పంచ్ సతీష్ ముదిరాజ్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును తన అనుచర గళంతో కలిసి తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పులిమామిడి రాజు చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా పులిమామిడి రాజు గుర్తింపు పొందారని అన్నారు. గ్రామాల అభివృద్ధి మరియు పట్టణాల ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.పులిమామిడి రాజు మాట్లాడుతూ తనపై చూపిన గౌరవానికి సర్పంచ్ సతీష్ ముదిరాజ్కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ప్రభు సార్, మోహన్, ఉప సర్పంచ్ మల్లేశం , పాండు, రాజు, కిష్టయ్య, అంజయ్య, ఆంజనేయులు, మంజూరు, మహబూ, శ్రీను, కార్తీక్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, అఖిల్, సోమశంకర్, మొయిజ్ మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

**: మాజీ ఎంపీ నామ**

**- ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యం తగదు : మాజీ ఎంపీ నామ**

**పంట నష్ట పోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించాలి : మాజీ ఎంపీ నామ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, అకాల వర్షంపై బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న అలాగే ఉండిపోయాయని, కొన్ని చోట్ల పట్టాలు అందుబాటులో లేక ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, నాడు కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు అధిక సంఖ్య లో ఏర్పాటు చేయడంతో పాటు, ఖమ్మం జిల్లా బోనకల్లో అకాల వర్షాల



వల్ల దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి నాటి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. నేడు అనేక చోట్ల పంటను కోసి కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నపై కప్పిన పట్టాలు గాలికి లేచి పోవడంతో వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అలాగే కాంటాలు వేసి ఉన్న బస్తాలు ఎగుమతి చేయకుండా అలాగే ఉంచడంతో అవి కూడా తడిసిపోయాయని గ్రామానికి చెందిన రైతులు తెలిపారన్నారు. ముఖ్యంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కొందరు చెత్తకు నిప్పు పెట్టగా, అవి పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించి కాంటాలు వేసిన వందలాది క్వింటాళ్ల మొక్కజొన్న బస్తాలు, మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని తెలియజేశారు. అదే గ్రామం లో మేతకు వెళ్లిన గొర్రెలు మంటల్లో గాలి ఆడక చనిపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం ప్రకటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయినట్లు సమాచారం వస్తోందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు.

## మంద వెంకటేశ్వర్లు ను వరించిన స్వర్ణ నంది అవార్డు

- సామాజిక సేవకు కేరాఫ్ - వెల్లువెత్తుతున్న అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ రవింద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ నందు మొగిలి ఎంటర్టైన్మెంట్ సహకారంతో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది అవార్డు అందుకున్న ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, సామాజిక సేవకుడు, ఇండిపెండెంట్ జర్నలిస్టు మంద వెంకటేశ్వర్లు. కరోనా సమయంలో 83 రోజులు అనాథలకు పేద ప్రజలకు, కార్మికులకు ఉచితంగా నిరంతరం బోజనం అల్పాహారం, మాస్కులు పంపిణీ చేసి నందుకు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సందర్భంగా గత అనేక సంవత్సరాలుగా ఇండిపెండెంట్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్న మంద వెంకటేశ్వర్లు,కు స్వర్ణ నంది అవార్డు లభించింది. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఆదివారం నాడు హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదుగా మంద వెంకటేశ్వర్లు స్వర్ణ నంది అవార్డు అందుకున్న సందర్భం ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు మంద వెంకటేశ్వర్లు పోరాట గళం టీవీ డిజిటల్ మీడియా చానల్ నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా పోరాటం గళం టీవీ లో వార్తలు ప్రచారం చేయడంలో దిట్ట. సామాజిక సేవ, జర్నలిజం వృత్తినే శ్వాసగా, నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. నంది అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ మంద వెంకటేశ్వర్లు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

## రైతు ప్రభుత్వం" ఎక్కడ చింతకాని అగ్ని ప్రమాదంపై స్పందన శూన్యం

**అగ్నిప్రమాదం కంటే ప్రభుత్వ నిర్లక్ష్యమే పెద్ద దెబ్బ!.పంటలు కాలిపోయినా పాలకులకు చలనం లేదు.- లింగాల కమల్ రాజు ఆగ్రహం.వాగ్దానాలే గానీ, చర్యలేవీ లేవు.రైతుల కష్టం బూడిద బాధితులకు ఆదరణ ఎక్కడ స్థానిక రాజకీయ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన లింగాల కమల్ రాజు**



నేటి శుభోదయ, :రాథోడ్, చింతకాని, మే 4:ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ ప్రమాదంలో సుమారు 80 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలిపోవడంతో పాటు, వందల సంఖ్యలో గొర్రెలు సజీవ దహనమయ్యాయి. రైతులు కష్టపడి పండించిన పంట కాటాలు వేసి నిల్వ చేసిన బస్తాలతో సహా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటన జరిగి రెండు రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.



రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంపై స్థానిక నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు నష్టపోయిన రైతులను పరామర్శించి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇంత పెద్ద ప్రమాదం జరిగినా స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. "ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం" అని చెప్పుకునే పరిపాలనలో ఈ నిర్లక్ష్యం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై నిరసనగా బిఆర్ఎస్, సీపీఎం నాయకులు కలిసి ధర్నా నిర్వహించి, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు, డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రైతు నాయకులు మంకెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**రైతు సంగం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు**

**జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంగం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను కోరారు. నేడు సంగం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో జాయింట్ కలెక్టర్ మాధురి గారికి ఇవ్వటం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరి, జొన్నలు కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభం చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. శివంపేట గ్రాుజా వరి కొనుగోలు కేంద్రంను రేపు ప్రారంభం చేస్తామని డి సి ఓ కిరణ్ కుమార్ గారు హామీ ఇచ్చారు. నిర్లక్ష్యం గా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం రైతు సంగం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, రైతు సంగం నాయకులు మల్లరెడ్డి, జైపాల్ రెడ్డి, విఠల్,మురళి రైతులు పాల్గొన్నారు

## బుగ్గవాగు చెక్ డ్యాం సవరించిన అంచనాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

**- సీఎం రేవంత్, మంత్రి మండలికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు- కామేపల్లి, రఘునాథపాలెం మండలాలకు మహర్దశ- బుగ్గవాగు ఎడమ వరద కాలువతో రఘునాథపాలెం మండలం సస్యశ్యామలం - రూ.88.42 కోట్లకు సవరించిన ప్రతిపాదనకు కేబినేట్ అనుమతి- మంత్రి తుమ్మల పట్టుదలతో ఖమ్మం రైతులకు సాగునీటి భరోసా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి బలాన్నిచ్చే బుగ్గవాగు ఎడమ వరద కాలువ పనుల సవరించిన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఈ రోజు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రిమండలికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి, రఘునాథపాలెం మండలాల్లో వ్యవసాయ రంగానికి నూతన దశ ప్రారంభమవుతుంది.బుగ్గవాగు ఆనకట్ట నుంచి ఎడమ వరద కాలువ, బ్రాంచ్ కాలువల నిర్మాణం, అనుబంధ సివిల్ పనుల కోసం మొత్తం రూ.88.42 కోట్ల సవరించిన పరిపాలనా అనుమతికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రారంభ అంచనా రూ.39.21 కోట్లుగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టు రూపకల్పనలో సాంకేతిక మార్పులు, ఆధునికీకరణ కారణంగా వ్యయం పెరిగింది. తాజా అంచనాల ప్రకారం పనుల ఖర్చు రూ.53.29 కోట్లు, పన్నులు రూ.21.23 కోట్లు, భూసేకరణకు రూ.10.71 కోట్లు, ఇతర వ్యయాలకు రూ.3.19 కోట్లు కేటాయించారు.ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి, రఘునాథపాలెం మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 31 చెరువులను వరద నీటితో నింపే అవకాశం లభిస్తుంది. దాదాపు 2,866 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుండటంతో, రైతులకు నిత్య సాగునీటి భరోసా కలుగుతుంది. ఇది వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు, రైతుల ఆదాయ వృద్ధికి దోహదం చేయనుంది.గతంలో భూసేకరణ సమస్యలు, రైతుల అభ్యంతరాల కారణంగా ఈ పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో ప్రాజెక్టు రూపకల్పనలో కీలక మార్పులు చేశారు. ఓపెన్ కాలువ తవ్వకానికి బదులుగా భూగర్భ పైపులైన్ (గ్రావిటీ మెయిన్) విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా భూసేకరణ అవసరం 232 ఎకరాల నుంచి కేవలం 51 ఎకరాలకు తగ్గింది. దీంతో రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టు అమలు సాధ్యమవుతోంది.ఈ కాలువ పనులు చేపట్టడం వలన నూతనంగా కామేపల్లి మండలంలో 23 చెరువులు, రఘునాథపాలెం మండలంలో 8 చెరువులను ఈ కాలువ ద్వారా వరద నీటితో నింపి, రైతులకు సాగునీటిని అందించవచ్చు. ప్రస్తుతం రఘునాథపాలెం మండలంలోని చెరువులకు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ, ఎత్తిపోతల కోసం ప్రభుత్వానికి విద్యుత్ ఖర్చు భరించాల్సి వస్తుంది. బుగ్గవాగు ఎడమ కాలువ పూర్తయిన తర్వాత, గ్రావిటీ విధానంలోనే నీరు సరఫరా అవ్వడం వల్ల విద్యుత్ వినియోగం పూర్తిగా తగ్గి, ప్రభుత్వానికి గణనీయమైన ఆర్థిక ఆదా కలుగుతుంది. ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి మండలంలోని 23 చెరువులు, రఘునాథపాలెం మండలంలోని 8 చెరువులు మరియు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా నింపబడే చెరువులు నింపబడుతూ, రఘునాథపాలెం మండలం మొత్తం ప్రాంతం సస్యశ్యామలం వైపు దూసుకెళ్లనుంది. దీని ఫలితంగా పంటల విస్తీర్ణం పెరగడం, పంటల వైవిధ్యం పెరగడం, రైతుల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడం వంటి అనేక ప్రయోజనాలు కలగనున్నాయి.ఈ ప్రాజెక్టు అమలులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. క్యాబినెట్ ఆమోదంతో పనులు వేగవంతం కానుండగా, ఖమ్మం జిల్లాలో సాగునీటి వనరులు మరింత బలోపేతం కావడంతో పాటు రఘునాథపాలెం మండలం సస్యశ్యామలంగా మారే దిశగా కీలక అడుగు పడినట్టైంది.

## అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను చేదించిన సంగారెడ్డి జిల్లా పోలీసులు

**రూ:2 లక్షలు, 1- పిస్టల్ (2 రౌండ్స్), 1-ఎయిర్ గన్, 2-కత్తులు, 6-సెల్‌ఫోన్లు, టిప్పర్ స్వాధీనం..నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు. వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, నారాయణఖేడ్ పట్టణంలోని మనూర్ ఎక్స్ రోడ్ వద్ద తేది 09/10-04-2026 మధ్య రాత్రి డీసీఎం వాహనం దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఈ విషయమై నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు మాలిపాటిల్ దత్తు తేది 11-04-2026న ఉదయం 10:15 గంటలకు ఫిర్యాదు చేయడం జరిగింది. తన డీసీఎం వాహనం (నంబర్: ఏపి 28 టిజ 3708)ను 09-04-2026న మధ్యాహ్నం 12 గంటలకు డ్రైవర్ గైనీ సునీల్ మనూర్ ఎక్స్ రోడ్ వద్ద పార్క్ చేసి గ్రామానికి వెళ్లగా, మరుసటి రోజు రాత్రి 9 గంటలకు వాహనం కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. ఈ మేరకు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 84/2026, సెక్షన్ 305(బి) బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టడం జరిగింది. వివరాలలోని వెళితే: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, నారాయణఖేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు సేకరించి, తేది 03-05-2026 రాత్రి 9:30 గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని పంచగామ కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు:1. మహమ్మద్ ఖుర్షీద్ అహ్మద్ (వయసు 53, డ్రైవర్, కుత్‌కట్‌పల్లి, హైదరాబాద్) 2. మహమ్మద్ జాఫర్ అలీ (వయసు 55, డ్రైవర్, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్) వారి వద్ద నుండి 1 పిస్టల్ (2 రౌండ్స్), ఒక ఎయిర్ గన్, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఇద్దరు వ్యక్తులు నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, సయ్యద్ సయీద్, షేక్ నిజాం, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్, గులాం రబ్బానీ, సలావుద్దీన్, బాబా, మొహ్సిన్ షా, రేహాన్ తదితరులతో కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో వాహన దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు.ఒక రాష్ట్రంలో వాహనాలను దొంగిలించి, మరో రాష్ట్రంలో విక్రయించడం ద్వారా పోలీసులను తప్పుదోవ పట్టించే విధంగా నేరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది.అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు: మహమ్మద్ ఖుర్షీద్ అహ్మద్, మహమ్మద్ జాఫర్ అలీ, సయ్యద్ సయీద్, షేక్ నిజాం, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ పరారీలో ఉన్న నిందితులు: నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, గులాం రబ్బానీ, సలావుద్దీన్, బాబా, మొహ్సిన్ షా, రేహాన్.

నిందితుల నుండి స్వాధీనం చేసిన సొత్తు:

1-పిస్టల్ (2 రౌండ్స్)
ఎయిర్ గన్
కత్తులు -- 2
నగదు రూ. 2,00,000/-
సెల్‌ఫోన్లు -- 6
టిప్పర్ వాహనం (ఎం.హెచ్ 22 ఎఎ 1413)

ఒప్పుకున్న కేసులు: మొత్తం 11 కేసులు (తెలంగాణ -- 5, కర్ణాటక -- 1, మహారాష్ట్ర -- 5)లో వాహన దొంగతనాలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు.గతంలో కూడా ఎ1- ఖుర్షీద్ అహ్మద్‌పై కర్ణాటక, హైదరాబాద్ పరిధిలో పలు వాహన దొంగతన కేసులు ఉన్నాయి.2 జాఫర్ అలీపై ఎన్.డి.పి.ఎస్ కేసులో జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది.అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను అరెస్టు చేసి, ఈ కేసును ఛేదించిన సిసిఎస్ సంగారెడ్డి బృందం, నారాయణఖేడ్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ ప్రెస్ మీట్ నందు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ప్రసాద్ రావ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గాలి దుమారం దెబ్బకు బోనకల్‌లో విద్యుత్ వ్యవస్థకు దెబ్బ

**యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ**




రాథోడ్, బోనకల్, మే 3:బోనకల్ మండలంలో అకస్మాత్తుగా సంభవించిన గాలి దుమారం విద్యుత్ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసింది. అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా 33 కేవీ బోనకల్ ఫీడర్ పరిధిలో జానకిపురం సమీపంలో రహదారి పక్కన ఉన్న చెట్లు కూలిపోవడంతో నాలుగు 33 కేవీ విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది.అదే విధంగా బ్రాహ్మణపల్లి వద్ద విద్యుత్ లైన్లు తెగిపోవడం, వల్లాపురం సమీపంలో ఇన్సులేటర్లు విరగడం, ఇతర ప్రాంతాల్లో 11 కేవీ మరియు ఎల్టీ లైన్లపై చెట్లు పడిపోవడంతో మండలంలోని పలు గ్రామాలు చీకటిలో మగ్గాయి.ఈ పరిస్థితిపై విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి పునరుద్ధరణ పనులను వేగవంతం చేశారు. బోనకల్ సెక్షన్ సిబ్బంది, కాంట్రాక్టర్ల సహకారంతో విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, తెగిన తీగలను సరిచేయడం, లైన్లపై పడిన చెట్లను తొలగించడం, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు చేపట్టడం జరిగింది.గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజలు కూడా సహకరించడంతో పనులు మరింత వేగంగా కొనసాగాయి. అధికారుల కృషితో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరించారు.గాలి దుమారం ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ... వేగవంతమైన చర్యలతో విద్యుత్ శాఖ పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చింది.

## రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన శిరిణ్మయి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారంలో భాగంగా చింతగుర్తి (గ్రామ పంచాయతి) కార్యాలయం లో రైతులకి నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, మట్టి నమూనాల సేకరణ, వేసవి దుక్కుల చేయటం వలన కలిగే ప్రయోజనం గురించి వివరించారు. అలాగే పచ్చి రొట్ట వేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు నుండి సేకరించి మట్టి పరీక్షల యొక్క ఫలితాల





పత్రాలు రైతులకు అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శిరిణ్మయి, గణేశ్వరం సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావు,మెంటెం రామారావు రైతులు పాల్గొన్నారు."

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి..**



సిద్దిపేట్, మే 4, నేటి శుభోదయ: ప్రజావాణి కార్యక్రప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగామంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగాపరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృతజిల్లాకార్యాలయసముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి



కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు..



# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

**దీదీ అరాచక పాలనకు చరమగీతం**
**దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభంజనం**
**- ముగ్గురు మంత్రులున్నా రైతన్నకు కన్నీళ్లే, 48 గంటల్లో ధాన్యం కొనాలి**
**- మహిళా బిల్లును అడ్డుకునే కుట్ర, ప్రతిపక్ష నేతవి చిన్నపిల్లల చేష్టలు**
**సెప్టెంబర్ 10న మోదీ సభకు చీమల దండులా కదిలిరావాలి - మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంగ, వంగ, కళింగ రాజ్యాలతో పాటు కాకతీయుల గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**- జనసంఘ్ ఆవిర్భావం, 'దేశమే ప్రథమం'**

స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పాలనను వ్యతిరేకిస్తూ స్వతంత్ర భారతానికి బలమైన రాజకీయ పార్టీ అవసరమన్న ఉద్దేశ్యంతోనే భారతీయ జనసంఘ్ ఆవిర్భవించిందని ఎంపీ రఘునందన్‌రావు గుర్తుచేశారు. 'దేశం కోసం పార్టీ, పార్టీ తర్వాతే వ్యక్తి' అనే నినాదంతో కలకత్తా (పశ్చిమ బెంగాల్) గడ్డపైనే పార్టీ పునాదులు పడ్డాయన్నారు. ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలన్న ఉన్నతమైన ఆశయంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి క్యాబినెట్‌ను సైతం జనసంఘ్ ధైర్యంగా ఎదిరించి నిలబడిందని ఆయన వివరించారు.

**- దీదీ అరాచకాలపై సమరం, దేశవ్యాప్తంగా ఎన్డీఏ హవా**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ సాగిస్తున్న గూండాగిరీ, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తొమ్మిది నెలల గర్భిణిని బలితీసుకున్న అరాచక శక్తులను, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. నాడు కేవలం మూడు స్థానాలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు బెంగాల్‌లో అధికారానికి చేరువవుతోందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అసోం, పుదుచ్చేరిలలో అధికారాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో టీవీకే (విజయ్) పార్టీతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కేరళలో పాగా వేయడం తథ్యమన్నారు.

**- విపక్షాల కుట్రలు, ప్రతిపక్ష నేత తీరు శోచనీయం**

పార్లమెంటులో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ తీవ్రంగా తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకువచ్చిన రాజ్యాంగంలోని 131వ సవరణ (మహిళా రిజర్వేషన్ బిల్లు), డీలిమిటేషన్ బిల్లులను ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకునే కుట్ర చేశాయన్నారు.





లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ కీలకమైన దేశ సమస్యలపై మాట్లాడకుండా తన నాయనమ్మ, కుక్కల భయం గురించి చిన్నపిల్లల చేష్టలతో మాట్లాడటం, మైకుల వద్ద అసభ్యంగా ప్రవర్తించడం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.

**- ఖమ్మం రైతుల కష్టాలు, కొనుగోలు కేంద్రాల్లో దందా**

నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను స్వయంగా పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడుగడుగునా దోచుకుంటున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు, ట్రిప్ షీట్లు ఇవ్వాలన్నా కాంటా వేయడానికి, లారీలు పంపడానికి యథేచ్ఛగా రైతుల నుంచి పైసలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరుగాలం శ్రమించిన రైతులు వడ్లు, మొక్కజొన్న రాశుల మీద పడి కన్నీరు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు.

**- ముగ్గురు మంత్రులున్నా శూన్యం, 48 గంటల్లో ధాన్యం కొనాలి**

రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. ఒకరు పైసల మంత్రి (ఆర్థిక), ఒకరు వ్యవసాయ మంత్రి, ఇంకొకరు భూముల మంత్రి (రెవెన్యూ) ఉన్నప్పటికీ కనీసం వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి రైతులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఈ రైతుల ఉసురు తగిలితే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. రాబోయే 48 గంటల్లోగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**- కాషాయ ప్రభంజనం, సెప్టెంబర్ 10న మోదీ సభకు తరలిరావాలి**

దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మీడియా సమావేశం జరుగుతున్న హోటల్‌లో కావాలనే ఏసీలు, ఫ్యాన్లు నిలిపివేసి చీకట్లో ఉంచినా తమ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. సెప్టెంబర్ 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్ ,వాకధాని పుల్లారావు యాదవ్, రుద్ర ప్రదీప్, నాయుడు రాఘవరావు, నాయకులు చిలుకూరు రమేష్, ఇవి రమేష్, వక్కలంక సుబ్రహ్మణ్యం, పమ్మి అనిత, విజయ రాజు, మందడం సుబ్బారావు, మారుతి బాబురావు, బొబ్బ భాగ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## కమధురా నగర్‌లో ఓపెన్ నాలా, పార్క్ కాంపౌండ్ వాల్ నిర్మాణం తక్షణం చేపట్టాలి

**: కాలనీ వాసుల విజ్ఞప్తి**




నేరెడ్ మెట్, మే 4:మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నేరేడ్‌మెట్ ఎక్స్ రోడ్స్ సమీపంలోని మధురా నగర్ కాలనీలో ఓపెన్ నాలా సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని మధురా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.కాలనీలో ఉన్న ఓపెన్ నాలా కారణంగా డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ పేర్కొంది. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. దోమల పెరుగుదలతో వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున, ఓపెన్ నాలాపై బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, మధురా నగర్ మున్సిపల్ పార్క్‌కు సంబంధించిన కాంపౌండ్ వాల్ నిర్మాణం చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో పార్క్ భద్రత దెబ్బతింటోందని పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు వినియోగించే ఈ పార్క్‌లో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ఈ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతులు అందజేసినా పరిష్కారం కానందున, తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రతినిధులు డి. శ్రీనివాస్ రెడ్డి (అధ్యక్షుడు), కె. సూర్యనారాయణ (ప్రధాన కార్యదర్శి), వై. రవీంద్ర (ఉపాధ్యక్షుడు), కె. శ్రీనివాస్ (సలహాదారు)లు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల గోడు పట్టించుకోండి

**- ప్రభుత్వానికి రైతు సంఘాలు డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేయటంలో నిర్లక్ష్యాన్ని విడి నాడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ప్రభుత్వం పాలకులు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అఖిలపక్ష రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ఖమ్మం రూరల్ మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో సదర్శించి మొక్కజొన్న ధాన్యం రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తెలంగాణ రాష్ట్రరైతు సంగం సహాయ కార్యదర్శి మెడికంటి వెంకటరెడ్డి, రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, మల్లీదు నాగేశ్వరరావు మాట్లాడుతూ మొక్కజొన్న ధాన్యం కొనుగోలా ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేయటం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. రైతుల పట్ల శ్రద్ధ లేకపోవటమే ధాన్యం కొనుగోలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు ఎగుమతి దిగుమతులు వేగవంతం చేసే దానికోసం అవసరమైన అనుమతులు రైతులకు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి మద్దులపల్లి మార్కెట్ అధికారి దగ్గరికి వెళితే రైతులు పట్ల అధికారులు ఎవరిచ్చిన తీరు బాగాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి మార్కెట్లో దళారీలకే ప్రాధాన్యత కల్పించి అసలు మొక్కజొన్న రైతులను ఇబ్బందులు పెట్టం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. మార్కెట్లో దళారీ వ్యవస్థ అండగా ఉన్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మొక్కజొన్న ధాన్యం,ఎగుమతులకి దిగుమతులకి సమయం సరిపోకపోతే దాన్యం కాటా చేసి మార్కెట్ షెడ్లలో నిలుపుదలకు అన్ని రకాల సహకారం రైతులకు అందించాలని వారు ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, ఉన్నం రంగారావు, ధన మూర్తి, పగళ్ల వీరభద్రం, దొంతగాని వెంకన్న, మారుతి వెంకటరమణ, ఎస్ కే మేరా సాబ్, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అక్రమాల పై విచారణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో 2026-28 సంవత్సరం మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకం, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపకులు మామిడి సోమయ్య, ఖమ్మం యూనియన్ నాయకులను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నగేష్ ల నేతృత్వంలో ప్రతినిధి బృందం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో, ఖమ్మం జిల్లాలో కమిటీ నియామకం, దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని,ముఖ్యంగా, ఖమ్మం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకంలో అన్ని జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించకుండా, ఒకే యూనియన్ కు చెందిన పలువురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, కమిటీ నియామకం ప్రక్రియపై ముందస్తుగా ఎలాంటి అధికారిక నోటీసు లేదా సమాచారం ఇవ్వకుండానే గోప్యంగా నిర్వహించినట్లు జర్నలిస్టు వర్గాల్లో అనుమానాలు నెలకొన్నాయని, వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఆన్లైన్ లో దాఖలు చేయబడిన దరఖాస్తుల పరిశీలనలో అనర్హమైన దరఖాస్తులకు కూడా ఆమోదం తెలిపినట్లు సమాచారం అందుతోందని, ప్రభుత్వ జీవో నెం. 252 ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలు, పత్రికల ప్రామాణికత, సర్క్యులేషన్ ఆధారాలు, సంస్థ అనుమతులు, నియామక పత్రాలు, అనుభవ ధృవీకరణ పత్రాలు, పే స్లిప్పులు వంటి ముఖ్యమైన పత్రాలను సమగ్రంగా పరిశీలించకుండానే అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోందని, వాటిని బహిర్గతం చేస్తూ చర్యలు చేపట్టాలని కోరారు.

వెరిఫికేషన్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా పూర్తి చేసినట్లు, మీడియా రంగంపై సరైన అవగాహన, ఫీల్డ్ అనుభవం లేని వారిని కూడా అర్హులుగా పరిగణించినట్లు అభ్యంతరాలు ఉన్నాయని, ఈ పరిణామాల వల్ల నిజంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందనివారు ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల పై అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించబడిన దరఖాస్తులను పునఃపరిశీలించి, అర్హులైన, నిజమైన మీడియా ప్రతినిధులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా, భవిష్యత్తులో మీడియా అక్రిడిటెషన్ కమిటీలో అన్ని సంఘాలకు తగిన ప్రాధాన్యత చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, సమాన అవకాశాలు పాటించబడేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ (హెచ్ -2843), అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ మరియు మామిడాల కిరణ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజెఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, రమ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**: పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి**
**- రాష్ట్ర మంత్రులు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీసీలో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నేటి శుభోదయ ::: పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు 49 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా అవసరాలకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి పిపిసి కేంద్రంలో అవసరమైన నిల్వలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు.హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీరామ్, డిసిఓ, ఆర్టీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## సిఫిన్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం

**కాలనీవాసులతో కలిసి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్**



నేటి శుభోదయ :మల్కాజిగిరి, మే 4:ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫిన్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఫిన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఓమ్ రాజ్, అరుణ్, పెద్ది రాజు, చంద్రకళ, భాను ప్రకాష్, చంద్రకాంత్, శర్మ, సోమయ్య, శ్రీమన్నారాయణ, ఆనంద్, వెంకట్ రామన్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు సత్యనారాయణ, సంపత్ రావు తదితరులు హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం
## పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



సిద్దిపేట్, మే 4, నేటి శుభోదయ: మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మఇల్లుగృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి, మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.సోమవారం కొమ్మ నర్సింగరావు, గృహప్రవేశం లో పాల్గొన్న సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి,ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు.500 కే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, దేగల నర్సింలు, గ్రామ ఉపాధ్యక్షుడు మల్లేష్, రాజయ్య, కొండలు రెడ్డి, సుధాకర్, లక్ష్మయ్య,యాదగిరి అశోక్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్ పల్లి-హైదర్‌గూడ గడ్డ..బీజేపీ అడ్డా!.

విజయదుంధుభి మోగించిన పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి హవా



రాజేంద్ర నగర్,మే4(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ సాధించిన అఖండ విజయాల సందడి ఉప్పర్ పల్లి బీజేపీ కార్యాలయం వద్ద కార్యకర్తల ఉత్సాహం,బాణాసంచా హోరు,భారత్ మాతాకీ జై నినాదాలతో ప్రతి గల్లీ మార్మోగింది విజయ ప్రస్థానం.ఈ విజయం కేవలం అంకెలే కాదు..దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలనకు,దేశ భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న హోంమంత్రి అమిత్ షా పట్టుదలకు ప్రజలు ఇచ్చిన నీరాజనం.లక్ష్యం – తెలంగాణ..దేశవ్యాప్తంగా వీస్తున్న ఈ విజయ మారుతం త్వరలోనే తెలంగాణ గడ్డను తాకబోతోంది!.ఇదే జోష్‌తో,ఇదే పట్టుదలతో రాబోయే రోజుల్లో మన రాష్ట్రంలోనూ కాషాయ జెండా ఎగురవేస్తాం.ప్రజల ఆశయాలను నెరవేర్చే బీజేపీ ప్రభుత్వాన్ని స్థాపించడమే మన తక్షణ లక్ష్యం!.ఈ సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడికి,ప్రతి కమల సైనికుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- మానవ సేవే మాధవ సేవ -- ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలి
- డాక్టర్లు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి
- శాఖల వారీగా లక్ష్యాలతో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కలెక్టరేట్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు విస్తృతం చేయాలని, మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో రెడ్ క్రాస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం సమన్వయం కోసం జిల్లా స్థాయి నోడల్ అధికారిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ వైద్యులు, ప్రైవేట్ డాక్టర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సభ్యత్వం పొందాలని కలెక్టర్ ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. జిల్లాలోని శాఖల వారీగా సభ్యత్వ లక్ష్యాలను నిర్దేశించారు. సుమారు 15 ప్రధాన శాఖలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సభ్యత్వం పొందదలచిన వారు మరిన్ని వివరాల కోసం 9885581603, 9440003535, 9908153033 నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డాక్టర్ వి. చంద్రమోహన్, కె. నర్సయ్య, జనార్ధన్ రావు, హరి, కెఎస్ఎన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సి.పి.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు

## మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం సాధించినందుకు మణికొండల సంబరాలు:మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి




రాజేంద్రనగర్,మే 4(నేటి శుభోదయ):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలకు నేడు దేశవ్యాప్తంగా ప్రజల సపోర్టు బిజెపి పార్టీకి ఉందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం మణికొండ మర్రిచెట్టు సర్కిల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో



పశ్చిమబెంగాల్,అస్సాం, పుదుచ్చేరిలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించినందుకు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## నగల దుకాణంలో ఆటోమాటిక్ అలారం సిస్టటం ఏర్పాటు చేసుకోవాలి : సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగల దుకాణాల పరిసరాల్లో అత్యున్నత నాణ్యత గల సిసిటివి కెమెరాలను,ఆటోమాటిక్ అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో పిఎంజె జ్యువెలర్స్‌లో జరిగిన దోపిడీ, కాల్పుల ఘటన నేపథ్యంలో ఖమ్మం నగరంలోని నగల దుకాణాల యజమానులతో, షోరూం దుకాణాల ప్రతినిధులతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నగల దుకాణాల్లో భద్రతతో పాటు సీసీటీవీ నిఘా, అలారం వ్యవస్థలు, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు పెంచాలని సూచించారు. అదేవిదంగా మెటల్ డిటెక్టర్ పరికరాలను అమర్చుడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. నగల దుకాణాల వద్ద భద్రతను విధిగా సమీక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిదంగా పగలు, రాత్రివేళల్లో ఆయుధాల కలిగిన పోలీస్ బృందాలతో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ నిఘాను పెంచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో సైతం ఇటువంటి దోపిడీ ఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో పునరావతం కాకుండా అడ్డుకునేందుకు నిరంతరం అప్రమత్తం ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రరెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐలు కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, మురళి, సంజీవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు




సిద్దిపేట్, మే 4, నేటి శుభోదయం:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన సంగారెడ్డి పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోనినిరుద్యోగయువకుల కోసం నిర్వహించనున్న జాబ్ మేళాలలో జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సంగారెడ్డిపట్టణంలోని తార డిగ్రీ కాలేజీలో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ జాబ్ మేళాలో 250 పైగా వివిధ రంగాలలో గల ప్రైవేట్ కంపెనీలు పాల్గొని తమ కంపెనీలకు/సంస్థలకు అవసరమైన వాళ్ల ని వాళ్ల విద్యా అర్హతల ఆధారంగా ఎంపిక చేసుకుంటారని అన్నారు. మినిమం 10 వ తరగతి పాసైన వాళ్ల నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ వీటితో పాటు ఇతర అన్ని రకాల అర్హతలు గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ సిఇఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్, సిపిఓ దశరథ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అక్రమాలపై ఫిర్యాదు

- అవకతవకలకు తావులేకుండా అక్రిడిటేషన్లు కేటాయించాలి .- జిల్లా కలెక్టర్ దివాకరకు టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాలు.- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దివాకర.- చర్యల నిమిత్తం డీపీఆర్వో, డీసీవోకు ఆదేశాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై ఆడిటింగ్ చేపట్టడంతో పాటు ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా సాగేందుకు ఎన్నికలు నిర్వహించాలని అలాగే అవకతవకలకు తావులేకుండా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843), ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరకు సోమవారం వినతిపత్రాలు సమర్పించింది. గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఓ రెండు యూనియన్లకు సంబంధించిన జర్నలిస్టులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా చేస్తున్నారని తెలిపింది. ప్రెస్ మీట్ నిర్వాహకుల వివరాలు, ఆదాయం, ఖర్చులు వాటికి సంబంధించిన బిల్స్ చూపకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ ను భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించింది. జర్నలిస్టు వృత్తికే మచ్చ తెస్తున్న ఇటువంటి వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరింది. క్లబ్ నియమ నిబంధనల మేరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిటింగ్ చేయాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ పై గుత్తాధిపత్యం చెలాయిస్తున్నవారు చివరకు కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ పై ఉన్న అధికారమేంటని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వరకు పరిస్థితి వచ్చిందని టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ బృందం కలెక్టర్ దృష్టికి తెచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ సక్రమంగా సాగాలంటే ఆడిటింగ్ ప్రక్రియ చేపట్టడంతో పాటు నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అక్రిడిటేషన్ ల కేటాయింపులో అవకతవకలకు తావు లేకుండా చూడాలని కోరింది. అనర్హులు ఏ ఒక్కరికీ అక్రిడిటేషన్ కేటాయించొద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి చేసింది. నిబంధనల పేరుతో పెద్ద పత్రికలను ఇబ్బందులు పెట్టొద్దని, రకరకాల సర్టిఫికెట్ల పేరుతో అక్రిడిటేషన్ లలో కోత విధించొద్దని కోరింది. డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్పందించిన కలెక్టర్ డీపీఆర్వో, డీసీవోలకు చర్యల నిమిత్తమై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, మధుశ్రీ, జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఎన్. రామచంద్రమూర్తి, ఫయాజ్, అర్షద్, పాషా, గణేష్, కొరెకొప్పుల రాంబాబు, గోపి, కిరణ్, డి. రవికుమార్, ఉప్పలయ్య, వి. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

అక్రమ రవాణా జరిగితే 8712659111 కు సమాచారం ఇవ్వాలి : పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు.పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, మహేష్, సిఐ లు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ లి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04 : షాద్ నగర్: గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ పనిచేసిన ప్రదేశాన్ని సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటివరకు పనిచేసిన ఉపాధి హామీ కార్మికుల వేతనాలు చెల్లించక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు ఉపాధి హామీ కార్మికులకు వారం వరం పే స్లిప్పులను ఇవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కొత్తగా తెచ్చిన వి బ్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని రోజువారీ కనీస వేతనం 307 నుంచి 800 రూపాయలు పెంచాలని కనీస పని దినాలు 200 రోజులు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అయినా ప్రభుత్వని డిమాండ్ చేశారు అదేవిధంగా నూతనంగా రోజువారి రెండు పూటలు రెండు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని పైన ప్రభుత్వాన్ని వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనిచో ఎంపీడీవో కార్యాలయాన్ని కార్మికులతో ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు రవి నర్సింలు సత్తయ్య నరసమ్మ రవి అందాలు అంజమ్మ ఈశ్వరమ్మ నరసమ్మ జయమ్మ బాలయ్య సంతోష పార్వతమ్మ యాదమ్మ జ్యోతి సత్తెమ్మ మౌనిక లింగమయ్య రాములమ్మ అరుణ బాలకిషన్ సత్తెమ్మ లింగమ్మ లక్ష్మమ్మ శాంతమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సహాయార్థం 1,10,000 ఎల్ఓసిని లబ్ధిదారునికి అందచేత

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో

మంజూరైన ఎల్ఓసిని అందించిన బిఆర్ఎస్ నాయకులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04 :షాద్ నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ద్యాగ సువర్ణ అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్య సహాయం కొరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మెరుగైన వైద్యం కొరకు తన సిఫారసుతో 1,10,000 విలువైన ఎల్ఓసిని మంజూరు చేయించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్,హనుమారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిస్మిల్లా మార్బుల్స్, టైల్స్, గ్రానైట్ అండ్ ఐరన్ స్టోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత , టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర, నేటి శుభోదయ ::: మధిర, మధిర పరిసర ప్రాంత ప్రజల గృహ నిర్మాణం అవసరం నిమిత్తం పివిఆర్ గార్డెన్ సమీపంలో ఎస్.కె నాగుల్ మీరా చేత నూతనంగా ఏర్పాటు చేసిన బిస్మిల్లా మార్బుల్స్ ,టైల్స్, గ్రానైట్, ఐరన్ స్టోర్ ను మధిర మున్సిపాలిటీ మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత , టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ,విజయవాడ ధరలకే మధిర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అని, మార్బుల్స్, టైల్స్ వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని బిస్మిల్లా స్టోర్ ప్రొప్రైటర్ ఎస్.కె నాగుల్ మీరా కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్



పర్సన్ సామినేని సుజాత ని, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ని, ప్రారంభోత్సవానికి విచ్చేసిన కౌన్సిలర్లకు, ముఖ్య నాయకులకు ధన సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , రంగా హనుమంతరావు,వార్డ్ కౌన్సిలర్లు దోర్నాల శిరీష రవి, ములకలపల్లి వినయ్, బోడేపూడి రేవతి, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, కళ్యాణపు పుల్ల రావు, గద్దం రమేష్, కోట డేవిడ్, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మేస్త్రీలు తదితర ముఖ్యంగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయంతో సంబరాలు

:సందీప్ ముదిరాజ్.



రాజేంద్ర నగర్,మే 4(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన దేశంలో ఐదు రాష్ట్రంలో జరిగిన ఎలక్షన్ లో మూడు రాష్ట్రాలు వెస్ట్ బెంగాల్,అస్సాం,పుదీచరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం జరిగింది.కావున రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు,కార్యకర్తలుతో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ శ్రీధర్,జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,సోల్కర్ రెడ్డి,హరికిషన్ జి,కోరని క్రాంతి,పి.రవీందర్,వేములమల్లేష్,బాబురావు,బాలకృష్ణ,యాదగిరి,రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్ చారి,సరిత రెడ్డి,కవిత,యాదయ్య,విజయ్ యాదవ్,వేణుగోపాల్,శివ,జంగయ్య,షేక్ బాషా,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్ను ఓడించాలని చూశారు.. వారు గెలవకుండా నేను అడ్డుపడ్డా


షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 4 : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీగాపూర్ లో పంచాయతీ, డ్వాక్రా భవనం



ప్రారంభించిన ఎమ్మెల్యే పంచాయతీ భవనం ప్రహరీ నిర్మాణంపై సర్పంచి జయప్రద జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి చెరో మాట.. వాదనలు ఒద్దని, ప్రగతి కోసం కలిసి పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే కొత్తూరు..“అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు.. పంచాయతీ ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని ఓడించేందుకు నేనూ సర్వశక్తులు ఒడ్డాను.. అంతిమంగా ప్రజా తీర్పు భిన్నంగా వచ్చింది. కానీ, ఆ తీర్పును గౌరవించి, రాజకీయాలను పక్కన పెట్టి, సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి..” అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ, డ్వాక్రా భవనాలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనుల జాబితాను వివరిస్తూ సర్పంచి జయప్రద జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఇందులో భాగంగా పంచాయతీ భవనం చుట్టూ ప్రహరీ నిర్మించాలని కోరాగా.. ఆ వెంటనే పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి స్పందిస్తూ కాంపౌండ్ వాల్ అవసరం లేదు అని అనడంతో ఆయనపై సర్పంచి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రహరీ ఆవశ్యకతపై నా వద్ద సమాధానం ఉంది.. వద్దనడానికి కారణాలు ఏంటో చెప్పాలి అనీ సర్పంచి నిలదీశారు. దీనిపై కలగజేసుకున్న ఎమ్మెల్యే వాదనలు వద్దని, ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకుందామని సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని, అనంతరం ప్రజా సంక్షేమం కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యే హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేసిన పనులను వివరించారు. అంతకుముందు ఎమ్మెల్యేను డ్వాక్రా మహిళలు, సర్పంచి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సేంద్రియ ఎరువులు, మట్టిసారంపై అవగాహన- రైతు వేదికలో నిపుణుల సూచనలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో క్లస్టర్ స్థాయిలో ప్రత్యేక వ్యవసాయ ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కేశంపేట, చింతకుంటపల్లి, చౌలపల్లి, సుందరపురం గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ ముఖ్యంగా పాల్గొన్నారు.వ్యవసాయ అధికారులు రైతులకు పంటల దిగుబడి పెంపు, సేంద్రియ ఎరువుల వినియోగం, భూసారా పరీక్షల ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. భూమి ఆరోగ్యం మెరుగుపడితేనే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని, ప్రతి రైతు తమ భూమికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సేంద్రియ పద్ధతులు అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు పంటల నాణ్యత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ నిఖిల్ రెడ్డి, కేశంపేట సెక్రటరీ విద్యావతి, సుందరపురం సెక్రటరీ శ్రవణ్, డిప్యూటీ సర్పంచ్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన రైతులు తమ సమస్యలను అధికారులతో పంచుకుని సూచనలు స్వీకరించారు.

## ఫలించిన మోదీ, షా వ్యూహం బెంగాల్లో బిజెపి చారిత్రక విజయం

**దీదీ అరాచక పాలనకు చరమగీతం పాడిన బెంగాలీలు**

**అస్సాంలో మరింత మెరుగుపడిన బిజెపి**

**సమర్థవంతమైన పాలనకు నిదర్శనమే నేటి ఫలితాలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 04 :ఈరోజు మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా బిజెపి పట్టణ నాయకులు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో షాద్ నగర్ ముఖ్య కూడలిలో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బెంగాల్లో బిజెపికి చరిత్రాత్మక విజయం అని అన్నారు. దీదీ ఆరాచకాలను బెంగాల్ ప్రజలు మట్టి కరిపించారని అన్నారు. ఈ గెలుపు దేశ ప్రజలందరిదీ అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడ బిజెపి జెండా ఎగురవేస్తాం అని అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, కౌన్సిలర్ ప్యాట అశోక్, వంశీకృష్ణ, మోహన్ సింగ్, చెట్ల వెంకటేష్, తాండ్ర రమేష్ రెడ్డి, మల్చలం మురళి, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, పిట్టల సురేష్, మఠం ఋషికేష్ క్యామ మహేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్, డాక్టర్ వెంకటేష్ యాదవ్, కిరణ్ గౌడ్, కుడుముల బాల్ రాజ్, వెంకనోళ్ల వెంకటేష్, అనిల్ కుమార్ గౌడ్, హరీష్ ముదిరాజ్, కృష్ణ యాదవ్, రఘు, ప్రశాంత్ గౌడ్, దివిటి వెంకటయ్య, బాల్ రెడ్డి, బాస్కర్, శ్రావణ్, కిషన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కే నర్సింహ్మా, మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు వచ్చిన వాటిని పరిష్కరించేందుకు కృషి

**ఆర్డీవో వెంకటరెడ్డి.**



రాజేంద్రనగర్,మే 04(శుభోదయ):ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడు సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ఆర్డీవో కార్యాలయం సిద్ధంగా ఉందని ఆర్డిఓ వెంకటరెడ్డి తెలిపారు.సోమవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వాహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి డివిజన్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.ఈ ప్రజా వాణిలో 3 దరఖాస్తులు స్వీకరించడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ,మున్సిపల్,హౌసింగ్ బోర్డు సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాధాన్య అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**– అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి**



ఖమ్మం, నేటి శుభోదయ::: ప్రాధాన్య అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన ప్రాధాన్య అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లందు రోడ్ వద్ద ఉన్న నిర్మాణాన్ని రేనోవేషన్ చేసి ఫ్రూట్ మార్కెట్ స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలు సమయానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫ్రూట్ మార్కెట్ కాంపౌండ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించి నిధులు మంజూరు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిల్పారామం కోసం ఇప్పటికే 9 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, అదనంగా 3 ఎకరాలు 21 గుంటలు అవసరమని, వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను సమయానికి పూర్తి చేయాలని, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల్లో భాగంగా ప్రధాన సీవరేజ్ పైపులైన్ పనులను వేగవంతం చేయాలని, మొత్తం 8.5 కి.మీ పైపులైన్‌లో ఇప్పటికే 7.7 కి.మీ పూర్తి అయినందున మిగిలిన పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో ఎటువంటి మిక్సేజ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధంసలాపురం వద్ద ఎస్టీపీ పనులు త్వరలో ప్రారంభించాలని తెలిపారు.



హరిత హోటల్ నిర్మాణానికి భూమి అప్పగించడం జరిగిందని, వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ-9లో కొంత మేరకు భూసేకరణ సమస్య ఉందని, స్థానికులతో చర్చించి త్వరగా పరిష్కరించాలని, తహసీల్దార్, సబ్ కలెక్టర్‌ను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో విజయ డంకా మోగించిన బిజెపి విజోత్సవ వేడుకల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,మే 04(ఏంటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ బిజెపి కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.పుదుచ్చేరి అస్సాం పశ్చిమబెంగాల్ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించి విజయ డంకా మోగించిన భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు కాటేదాన్ కార్యాలయం వద్ద అంబారాన్ని అంటాయి.మిఠాయిలు పంచుకొని బాణాసంచా పేల్చి కార్యకర్తల కోలాహలం మధ్య సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్,సంతోష్ గౌడ్,నవారు మురళి,నర్సిరెడ్డి,రమణ గుప్తా,బుచ్చిరెడ్డి,ఎల్వి రెడ్డి, పృథ్వీరాజ్,తలారి చిన్న,శ్రీకాంత్ రెడ్డి,రమేష్,బొమ్మరాజు నరసింహ,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి,సురేష్ యాదవ్,రాజ్ కుమార్,రామారావు,శేఖర్,కొవ్వాకుల బాబురావు,అడికే శివ,శేఖర్,అంజమ్మ,భారతి,భూషణ్,రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వారం రోజుల్లో జిల్లాలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి



సిద్దిపేట మే 4, నేటి శుభోదయ: రాబోయే వారం రోజుల్లో జిల్లాలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 యాసంగిసీజన్‌కుసంబంధించి జిల్లాలో 427 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో సుమారు 350 కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు.వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లోఆరబోసిన ధాన్యంతడవకుండాటార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించే సమయంలో కూడా టార్పాలిన్‌లనువినియోగించాలని తెలిపారు.ప్యాక్స్ కేంద్రాల్లో మెజ్ (మొక్కజొన్న) కొనుగోలు చేపట్టాల్సి ఉందని, ఇందుకు



సంబంధించిఇప్పటికే 10 వేల గన్ని బ్యాగులు సరఫరా చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని గన్ని బ్యాగులనుకూడాఅందజేస్తామని పేర్కొన్నారు.గత యాసంగిలో జిల్లాలో 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని. ఈ సారి దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇప్పటికే సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని, దూర ప్రాంతాలకు కూడాఅవసరాన్ని బట్టి రవాణా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## త్రివేణి విద్యార్థులను సన్మానించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



హైదరాబాద్, ఖమ్మం , నేటి శుభోదయ ::: శ్రీ రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పలు విభాగాలలో విజేతలుగా నిలిచిన త్రివేణి విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ డి సోహిత మూడో తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంకును, నందన్ ఐదో తరగతిలో జిల్లా మొదటి ర్యాంకు ను, మోక్షిత ఆరవ తరగతిలో జిల్లా రెండో ర్యాంకును అలాగే పదవ తరగతిలో దేవి వెంకట సాయి జిల్లా మూడో స్థానాన్ని గెలుచుకున్నారు అలాగే మూడో తరగతిలో కనిష్క ఏడో తరగతిలో కృష్ణ తేజ ఎనిమిదో తరగతిలో లావణ్య శ్రీ,9వ తరగతిలో అఖిల్, జిల్లా స్థాయిలో కన్సోలేషన్ బహుమతులు



గెలుచుకున్నారని తెలియజేశారు. ఈ విజేతలు అందరినీ హైదరాబాద్ మాదాపూర్ లో శిల్పకళా వేదిక ప్రాంగణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజేతులైన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ద

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంతో నర్కుడ గ్రామంలో బీజేపీ సంబరాలు

**:తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్**



రాజేంద్రనగర్,మే4(నేటి శుభోదయ):ఐదు రాష్ట్రాలలో ఎన్నికలో ఫలితాల్లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకునే బిజెపి ప్రభుత్వం అతి ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో బిజెపి ఘనవిజయం సాధించిన సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో నానవాలా కుమార్ యాదవ్,మాజీ సర్పంచ్ సిద్ధులు,బురకుంట సంజీవ,నగేష్ గౌడ్,కనకమామిడి విష్ణు,వినోద్,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారు

**అరాచక పాలనకు ముగింపు పలికారు.. మూడు రాష్ట్రాల్లో బీజేపీ సత్తా..**

**సంబరాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారని,మమతా బెనర్జీ అరాచక పాలన నుంచి విముక్తి పొందేందుకు బీజేపీ ని గెలిపించారాని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.దేశంలోని మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో సోమవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టించిందన్నారు. ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని,పారదర్శకతను,భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపించారన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం,అవినీతి,అశాంతి పై తిరుగుబాటు చేశారని స్పష్టం చేశారు.మోదీ సారథ్యంలో ప్రజల విశ్వాసాన్ని బెంగాల్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఈ తీర్పుతో దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోందని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు.ప్రస్తుత ఫలితాలు చూస్తే ఇది కేవలం ఓటింగ్ కాదని, ప్రజల ఆలోచన విధానం మారుతుందనే సంకేతమన్నారు.ఇక కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ ఉనికి కోల్పోయిందని తెలిపారు.అస్సాంలో మరోసారి బీజేపీ కి ప్రజలు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడిపిస్తుండటంతో మళ్లీ ఆశీర్వదించారన్నారు.పుదుచ్చేరిలోనూ బిజెపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు.అనంతరం టపాసులు పేలుస్తూ..మిఠాయిలు పంచుతూ సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,ఫ్లోర్ లీడర్ ప్రమోద్,బిజెపి కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త వెంకటేశ్వర్లు జయలలిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం పెళ్లిరోజు జరుపుకుంటున్న కొత్త జయలలిత, వెంకటేశ్వర్లు దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు . ఉదయం సుమారు 2000 మందికి మజ్జిగను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తదనంతరము వారి నివాసంలో కేక్ ని కట్ చేయడం



జరిగింది. ఈ సందర్భంగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ వారు సుఖ సంతోషాలతో ఉండాలని ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని వారి ఇద్దరికీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి వెంకట రామారావు,వెచ్చ హరిబాబు, గోళ్ళ రాధ కృష్ణ, బచ్చు మురళి కృష్ణ,బచ్చు ప్రసాదు,మాశెట్టి వరప్రసాదు,వెచ్చ కృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ గెలుపు పట్ల సంబరాలు



ఏన్కూర్, నేటి శుభోదయ::ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ ,అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించటం పట్ల సోమవారం ఏన్కూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. మూడు రాష్ట్రాల్లో గెలవడం పట్ల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరు నాగేశ్వరరావు ,మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈశం రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు, నాయకులు వజినేపల్లి దరగయ్య, కృష్ణ, పెదముక్కుల నర్సింహారావు ,కోధుమూరి సురేష్ ,నల్లబోతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన సిరికొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.582 మార్కులు సాధించిన సుదీప్తినితో పాటు 550 పైన మార్కులు సాధించిన విద్యార్థులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందిస్తూ,భవిష్యత్తులో మీరు ఏమి కావాలని కోరుకుంటున్నారని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించాలని వారికి హితవు పలికారు.జిల్లాలో 107 ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగా నడుస్తున్నాయని,ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధన విధులు నిర్వహిస్తున్నారని,పదవ తరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం మౌలిక సదుపాయాలు ఎంతగానో మెరుగుపర్చిందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి,జెడ్పిహెచ్ఎస్ సిరికొండ గెజిటెడ్ హెచ్.ఎం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## వర్షం, గాలి దుమార బాధిత రైతులకు నష్ట పరిహారం అందించాలి

**: సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉరుములు మెరుపులతో, గాలి దుమారం తో పాటు అకాల వర్షం కారణంగా రాష్ట్రంలో నల్గొండ సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్బాద్, వరంగల్, నిజామాబాద్ , తదితర జిల్లాలలో వరి, మక్కలు, తదితర పంటలు తడిసి పోయాయి. గాలి దుమారం వలన మామిడి రాలిపోయింది. ఇంకా అనేక పంటలు దెబ్బ తిన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలి అని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. పంట నష్ట పరిహారం ఇవ్వాలి. తక్షణం తడిసిన పంటను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి అని పోటు రంగారావు కోరారు.

## సమ్మర్ క్యాంపు డాన్ బాస్కో ఆధ్వర్యంలో ప్రారంభం




వరంగల్ ప్రతినిధి మే 04 (నేటి శుభోదయ) డాన్ బాస్కో నవజీవన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రైజ్ అండ్ షైన్ సమ్మర్ క్యాంపు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా డాన్ బాస్కో నవజీవన్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఇల్లందుల రాజు మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతాలలో స్థిరపడిన ఉత్తరాది రాష్ట్రాల కార్మికుల పిల్లలకు రైజ్ అండ్ షైన్ సమ్మర్ క్యాంపు ద్వారా ఆటపాటలు, డ్రాయింగ్, పఠన నైపుణ్యం పెంపొందించేందుకు 45రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరికి తమ సంస్థ తరఫున భోజనం సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, రోహిత్ స్థానికులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, పొడిశెట్టి అన్నపూర్ణ, ధారవత్ అంజలి, తదితరులు పాల్గొన్నారు

## బెంగాల్ లో బి జె పి విజయం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల

**ఎన్డీఏ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన పాయం వెంకయ్య**



చింతూరు, నేటి శుభోదయ ::: బెంగాల్ లో బి జె పి ఎన్నికల్లో గెలవడం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కల అని, దేశంలో యన్ డి ఎ విజయం పట్ల గిరిజన మోర్చా నాయకులు పాయం. వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు డివిఎస్ఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు )ఒక ప్రకటనలో హర్షం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిద్ షా నాయకత్వంలో ఈ ఎన్నికల ఫలితాలు విభజన వాదులకు మంచి గుణపాఠం నేర్పిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ గగ్గోలు పెట్టిన అక్కడ నాయకులకి మంచి గుణపాఠం ప్రజలు ఓట్లు రూపంలో తెలియజేశారన్నారు .కార్యకర్తల పోరాటం వల్లే బెంగాల్లో బిజెపికి అధికారం అలాగే తెలంగాణలో కూడా అతి త్వరలో బిజెపి రావడం తథ్యం మోడీ నాయకత్వంపై విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం దేశ ప్రజలు ఎన్డీఏ కు మద్దతు తెలుపుతున్నారన్నారు. అనేదానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని,ఈ ఫలితాలు చారిత్రాత్మక ప్రజా తీర్పు భారత్ కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు.సబ్ కా సాద్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ ఇది ఎన్డీఏ స్ఫూర్తి,ఈ ఫలితాలు వికసిత భారత్ కు మరింత బలోపేతం చేస్తాయన్నారు.ఎక్కడ ఎన్నిక జరిగిన బిజెపి దే గెలుపు నీతి నిజాయితీతో అవినీతి రహిత పాలన సాగుతున్నందునే దేశంలో ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారు. అని భారతీయ జనతా పార్టీ నాయకులు పాయం వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు )తో పాటు కట్టం ముత్తయ్య, మడివి కన్నారావు, శ్యామల లక్ష్మణ్ రావు, జోగారావు, మడివి చందు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కొనుగోళ్లను పక్కాగా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశం**

**మోర్తాడ్,దొనకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ధాన్యం సేకరణ తీరును నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మోర్తాడ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు.ఇదే మండలంలోని దోనకల్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం సందర్శించారు.రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు.రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు,మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు.కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని,ట్రక్ షీట్ వివరాలు తమకు అందించడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా,మోర్తాడ్ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి దిలీప్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ,షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీసీఓను ఆదేశించారు.పూర్తి పారదర్శకంగా పని చేస్తూ రైతులు నష్టపోకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు.పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని,వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని,ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు.మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని,సత్వరమే ట్రక్ షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని,కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.కాగా రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి,శుభ్రపరచి బాగా ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,డీఆర్డీఓ సాయన్న,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,స్థానిక అధికారులు ఉన్నారు.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డీఆర్డీఓ సాయన్న,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సబ్ కలెక్టర్,ఆర్డీఓల నేతృత్వంలో డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**వర్షాలను దృష్టిలో ఉంచుకొని - ఖమ్మం, మద్దులపల్లి, వైరా, వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి - ట్రాక్టర్లు తో బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి - వ్యవసాయ అధికారులు కొనుగోలు సిబ్బంది అందుబాటులో ఉండాలి - కొనుగోలు కేంద్రాల్లో అవినీతి పై చర్యలు తీసుకోవాలి - కౌలు రైతులకు ఓటిపి సమస్యలు పరిష్కారం చేయాలి - వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో పేర్లు మిస్ అయిన రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయాలి - ధాన్యం కొనుగోలు 126 తిరస్కరణ, మిల్లర్లు, తరగు అంశాలు పరిష్కారం చేయాలి - రైతు సంఘాల సంయుక్త ప్రదర్శన కలెక్టర్ కి వినతి - కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి మరోవైపు వాతావరణ మార్పులు మూలం గా అకాల వర్షాలకు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్న రైతులు సమస్యలు పై సోమవారం రైతు సంఘాలు జిల్లా పరిషత్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నూతన కలెక్టర్ దివాకర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండ్డపాట్టి రమేష్ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, బిఆర్ ఎస్ రైతు విభాగం జిల్లా నాయకులు బంకా మల్లయ్య ఖమ్మం జిల్లా లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదురు కుంటున్న సమస్యలు ను వివరించారు. ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న, రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు అయింది అని పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది అని తెలిపారు . కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం అవడం,కనీస సౌకర్యాలు కల్పించకపోవడం , గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేకపోవడం , దిగుమతి ఆలస్యం పేరుతో అదనపు వసూలు , కొన్ని కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది చేతివాటం వలన రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు అని వివరించారు.వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో రైతుల పేర్లు కన్పించడం లేదని, కౌలు రైతులకు ఆన్లైన్ చేయకపోవడం వల్ల మొక్కజొన్న కొనుగోలు తీవ్ర జాప్యం జరుగుతుంది అని వివరించారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలంటే ఖమ్మం వ్యవసాయ మార్కెట్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో, వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి అని సూచించారు, రైతులు తమ ట్రాక్టర్లు ద్వారా దిగుమతి సెంటర్స్ కి మొక్కజొన్న బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి అని కోరారు. శనివారం , ఆదివారం కురిసిన వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా పట్టాలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని కోరారు, లారీలు దిగుమతి ఆలస్యం పేరుతో రైతులపై క్వింటాళ్ల కు వంద రూపాయలు భారం పడుతుందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో దిగుమతి అవకాశం ఇవ్వడం ద్వారా రైతులు తమ స్వంత ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు కు అవకాశం ఇవ్వాలి అని సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 126 తిరస్కరణ మిల్లర్లు తరగు అంశాలు పరిష్కారం చేయాలి అని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ రైతు ప్రతినిధులు లేవనెతిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పూర్తిగా ఆలకించి ఈ రోజు నుండి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కి అవకాశం ఇస్తున్నాం అని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో కూడా దిగుమతి చేస్తామని , వరి ధాన్యం కొనుగోలు కూడా వేగవంతం చేస్తామని, ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు అవకాశం పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, ఆవుల వెంకటేశ్వర్లు ,ఎస్ కె మీరా దుగ్గి కృష్ణ, తాళ్ళపల్లి కృష్ణ ప్రతాపనేని వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి పుచ్చాకాయల సుధాకర్,కొమ్మగంటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, పాశం అప్పారావు,కుసుపూడి మధు, గుర్రం కృష్ణయ్య, గద్దల పెట్టయ్య, మెకపోతుల శ్రీనివాసరావు , లక్ష్మణ్, చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రుల సమీక్ష**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు జిల్లా యంత్రాంగాలకు సూచించారు.సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,పౌర సరఫరాల సంస్థ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ బాబు,వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్ లు అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత అధికారులతో సోమవారం వరి ధాన్యం సేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.రాబోయే ఐదు రోజులలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కొనుగోలు చేసిన వరి ధాన్యం వర్షాలకు తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం నిల్వలను తక్షణమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులు,గోదాములకు తరలించాలని అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో తగినంత సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు



కేంద్రాల్లో నీరు నిల్వ ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు.అకాల వర్షాల సమయంలో పీపీసీల వద్ద 24 గంటలు పర్యవేక్షణ కొనసాగించాలని,అత్యవసర తరలింపుల కోసం తగిన సిబ్బంది,వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు.వరి తరలింపులో అంతరాయం లేకుండా రైస్ మిల్లర్లు,రవాణా సంస్థలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు,రైతుల ప్రయోజనాలను కాపాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సజావుగా,సమర్థవంతంగా వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగేలా కృషి చేయాలని,రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజను కొనేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డీఆర్డీఓ సాయన్న,డీసీఓ శ్రీనివాస్,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్,మార్కెటింగ్ శాఖ అధికారి గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పాటల పోటీలు

**- విజేతలకు నాలుగు బహుమతులు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీరామం జయలక్ష్మి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్ర స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు మరియు తెలుగు పాటలకు పట్టాభిషేకం కార్యక్రమం ఈనెల 2వ తేదీన హైదరాబాద్ లోని శారద లైవ్ స్టూడియో (మేడిన్ హాల్), 3వ అంతస్తు, శ్రీముఖి కంప్లెక్స్, హిమాయత్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో తమ గాత్ర ప్రతిభను ప్రదర్శించిన కళాకారులకు ప్రథమ బహుమతిగా రూ.20,000, ద్వితీయ బహుమతిగా రూ.10,000, తృతీయ బహుమతిగా రూ.5,000 నగదు బహుమతులు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీరాముల జగదీశ్వరరావు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతిభావంతులైన గాయకులకు కూడా ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేసినట్లు ఆయన వెల్లడించారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు**




కురవి, మే 4 (నేటి శుభోధయ) : మహబూబాబాద్ జిల్లాలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో కురిసిన వాన కారణంగా వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం గాలి, ఉరుములతో కూడిన వర్షం కారణంగా పలు గ్రామాల్లో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కురవి మండలంలోని రాజోలు, గుండ్రాతిమడుగు, ఆర్య తండా, లక్ష్మి తండా తదితర గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.., కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న రాశులు కుప్పలుగా పోసి ఉంచగా, వర్షం కారణంగా అవి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ పరిస్థితులు అనుకూలించలేదు. గత 15--20 రోజులుగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, లారీలు, సంచులు లేవని కారణాలు చూపుతూ అరకొరగా మాత్రమే కొనుగోళ్లు జరుపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంటలో సగానికి పైగా కల్లాల్లోనే తడిసి నష్టపోయిందని తెలిపారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు నాగేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎలగం సత్యం, రామగాని రవి, వేముల రంగయ్య, రేపాకుల పాపయ్య, బోళ్ళ వీరన్న, మడే ముత్తయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఎమ్మెల్యే సొంతంగా రూ”5 లక్షలు**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేత : దొంతి మాధవ రెడ్డి**



వరంగల్ ప్రతినిధి మే 04 (నేటి శుభోదయ):ఇటీవల ఆర్టీసీ సమ్మె సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ” 5 లక్షలు ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే తరపున వారి సోదరుడు అజయ్ రెడ్డి వారి కుటుంబానికి సంబంధిత నగదును అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్ ,రాష్ట్ర యువ నాయకులు పడిదల నవీన్ రావు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ వీణ విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,నర్సంపేట మండల ఉపాధ్యక్షులు గజ్జిరాజు,మధు,రాజు,నల్లబెల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, పట్టణ నాయకులు మండల నాయకులు రాము,గాని శ్రీనివాస్,గిరిగాని రమేష్, జిజ్జుల కార్తీక్,ఆర్టీసీ ఉద్యోగులు రూపిక సుమన్,కే రంగయ్య,మోహన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ ఫ్లాస్క్ లు,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్,మాస్క్ లు పంపిణి చేసిన పోలీస్ కమీషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :నిజామాబాదు వాసవి జనత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అవసరమైన సహాయక సామగ్రి పంపిణీ కార్యక్రమం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని,విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ ప్లాస్క్ లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మాస్కులు పోలీస్ కమిషనర్ స్వయంగా సిబ్బందికి ఈ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతు....ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆరోగ్యం మా ప్రాధాన్యత.ప్రజల భద్రత కోసం వారు నిరంతరం కష్టపడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తగినంత నీరు తాగడం,ఓఆర్ఎస్ తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.వాసవి జనత ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఈ సామగ్రిని అందించడం అభినందనీయం.ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సహకార భావాన్ని పెంపొందిస్తాయి.ప్రజలందరూ కూడా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ,పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎ.సి.పి మస్తాన్ అలీ,ట్రాఫిక్ సి.ఐ ప్రసాద్,రిజర్వ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వినోద్,వాసవి జనత ఫౌండేషన్ సభ్యులు సాయి ప్రసాద్,మేటూరి లక్ష్మణ గుప్తా,గోలి ప్రసాద్,నితిన్ నంగనూరి,కళ్యాణి మోటూరి,బచ్చు సాయికృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిడుగుపాటుకు గురైన కూలి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

**నీలం వెంకన్న కుటుంబానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్**



మహబూబాబాద్, మే 04 (నేటి శుభోదయ): అకాల వర్షం వల్ల ప్రాణాలు కోల్పోయిన పేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సుదనపల్లి గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షానికి, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పిడుగుపడి అమాలి కూలి నీలం వెంకన్న మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకన్న భౌతికకాయానికి వారు నివాళులర్పించారు. అనంతరం తీవ్ర విషాదంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్ లు తన వ్యక్తిగత సహాయంగా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి వెంకన్న మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న రైతు కూలీ కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జురి పిచ్చి రెడ్డి, మండల అధ్యక్షులు తోట లాలయ్య, మాజీ సర్పంచ్ బోడ శ్రీనివాస్, ఎల్లంపేట సర్పంచ్ అయూబ్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయంతో రాజేంద్ర నగర్ కోర్టులో లాయర్ల సంబరాలు




రాజేంద్రనగర్,మే04(నేటి శుభోదయ):పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని సంబరాలు , బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులైన కొంగళ్ళ నవీన్ వైస్ ప్రెసిడెంట్,రంగారెడ్డి అర్బన్ జిల్లా,బీజేవైఎం శ్రీనివాస్ నాయుడు బీజేపీ లీగల్ సెల్,లక్ష్మయ్య,తమ్మాలి యశ్వంత్ అదనపు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్,క్యాట్,మధుసూదన్ రెడ్డి స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్,రంగారెడ్డి జిల్లా,ఠాకూర్ వికాస్ సింగ్ కేంద్ర ప్రభుత్వ కౌన్సిల్,తెలంగాణ హైకోర్టు,వినోద్ వర్మ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్,శంషాబాద్ మండలం,వినోద్ రాథోడ్ బీజేపీ లీగల్ సెల్ మందారాజు రెడ్డి,కార్యనిర్వాహక సభ్యుడు–రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ రాజేంద్రనగర్ కోర్టులో స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.పైన పేర్కొన్న రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లే,తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని న్యాయవాదులు ధీమాగా ఉన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్ చకచక్యంగా పట్టుకున్న

**వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు**



వరంగల్ ప్రతినిధి మే 04, (నేటి శుభోదయ) :నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ముఠా గుట్టును టాస్క్ ఫోర్స్, నర్సంపేట పోలీసులు ఛేదించారు. దీనికి బాధ్యులైన మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశారు. రెండు రకాల నేరాలను వెల్లడించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సంపేటకు చెందిన ముగ్గురిని మొదట విచారణకు తీసుకొచ్చారు. వీరు అసలు రూ.100 నోట్లను ప్రింటర్ల సాయంతో ప్రింట్ తీసి అసలు నోట్లుగా చలామణి చేస్తున్నట్లు గుర్తించారు. వీరి సహాయంతో మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణలో తక్కువ అసలు నగదుకు ఎక్కువ నకిలీ(1:3) నగదు ఇస్తామని ఆశ చూపించినట్లు తెలిపారు."వీరిని నమ్మించడానికి అసలు రూ.500 నోటును అయోడిన్ టింక్చర్ ద్రావణంలో ముంచి మొదట నల్లగా మారుస్తారు. తర్వాత హైపో(సోడియం థయో సల్ఫేట్) ద్రావణంలో ముంచి రసాయన చర్యతో అసలు రూపం వచ్చేలా చేసి నమ్మించడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో డమ్మీ నోట్లకు నల్ల రంగు పూసి కట్టలు కట్టి కోరిన వారికి అందజేసేవారు. హైపోలో ముంచితే నార్మల్ నోట్లు అవుతాయని నమ్మించేవారు. పని అయ్యాక అక్కడ నుండి ఉడాయించేవారు. ఇదే విధంగా ఇటీవల నర్సంపేటలో సైతం మోసం చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఘనపూర్ (ములుగు), సికింద్రాబాద్, సుబేదారి, కే. యూ.సీ లో చేసినట్లు పోలీసులు తెలిపారు."నకిలీ నోట్లను తయారుచేసి (ప్రింట్ తీసి) మార్కెట్లో చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మరియు తెలంగాణలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి కోరిన వారికి రూపాయలు 500 నోట్ల పరిమాణంలో నెల్ల కాగితలను ఇస్తూ మోసాగిస్తున్న ఐదుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1) శాగంటి కిరణ్, నివాసం: నర్సంపేట: 2) నీరటి శివ, నివాసం: నర్సంపేటి మరియు 3) నీరటి రంజిత్, నివాసం: నర్సంపేట, 4) గుడికందుల రవి, నివాసం: నర్సంపేట: 5) పోరిక రాజ్కుమార్ ఏ రాజు, నివాసం: ఘన్ పూర్ (ములుగు), 6) తనమాల రాజశేఖర్, నివాసం: వేంసూరు, ఖమ్మం: 7) ముదురుకోల యాకంబరం, నివాసం: తాతానగర్, భువనగిరి: 8) చేను సాయికిరణ్, నివాసం: కారకగూడెం (మండలం), కొత్తగూడెం కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు

### ప్రింటర్ ల్యాప్ టాప్స్ స్వాధీనం

అరెస్టు చేసిన నిందితుల నుండి నకిటి నోట్లను, అసలు 1,48,000 రూపాయలను మరియు సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్, 13 సెల్ ఫోన్లు మరియు రెండు కార్లులను స్వాధీన పరుచుకున్నారు.ఈ ముఠా గతంలో ఘన్‌పూర్, సికింద్రాబాద్ (మోండా మార్కెట్), ఖమ్మం, కొత్తగూడెం, కేయూసీ, సుబేదారీ పరిధిలో అనేక మోసాలకు పాల్పడి జైలుకు వెళ్లినట్లు డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఛత్రినాక, నర్సంపేటలలోనూ ఇవే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు.సాహసోపేతంగా

### పోలీసుల అభినందనలు

ఈ ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూధన్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు బాబులాల్, శ్రీనివాస్, ఇతర సిబ్బందిని పోలీస్ కమిషనర్ (సీపీ) ప్రత్యేకంగా అభినందించారు

## ప్రజావాణి కార్యక్రమంలో 38 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## రైతులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలి

**గన్ని బ్యాగుల కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బంద: మాజీ ఎమ్మెల్యే రమేష్ డిమాండ్**



వరంగల్ ప్రతినిధి,మే 04 (నేటిశుభోదయ):యాసంగి వరి కోతలు చివరి దశ కు చేరుకున్నాయి. ధాన్యం రాశులు, మక్కలు మార్కెట్లోకి కొనుగోలకు చేరుతున్నాయి. ఇంతవరకు ప్రభుత్వం ఒక్క ధాన్యం గింజా కొనలేదని, బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ ఎనూమాముల లో ఆసియాలోనే రెండవ అతిపెద్ద ఎనూమాముల మిర్చి మరియు వ్యవసాయ మార్కెట్ లో మక్కలు, వరి ధాన్యం కాంటాల కొనుగోళ్లు సక్రమంగా జరగటం లేదని ఎండలు, ఆలస్య కొనుగోళ్ల, గన్ని బ్యాగుల కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని సోమవారం ఎనుమాముల మార్కెట్‌ను సందర్శించి, సమస్యలపై అధికారులతో చర్చించి, అగిపోయిన కాంటాల గురించి అధికారుల నుండి వివరాలు సేకరించి మార్కెట్‌లోని ధాన్య కుప్పలను, బస్తాలను పరిశీలించి రైతులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ధమాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి,నన్నపనేని నరేందర్, వాసుదేవ రెడ్డి,రాకేష్ రెడ్డి,లలిత యాదవ్,హరి రమాదేవి, రాజశేఖర్,వెంకట్ డివిజన్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ నేపథ్యంలో ముస్లిం మత పెద్దలతో పోలీస్ కమిషనర్ సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :బక్రీద్ పండుగను శాంతియుతంగా,సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు,మసీదు కమిటీ సభ్యులతో కీలక సమన్వయ సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించారు.ఈ సమావేశంలో పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు,ప్రజల సహకారం,శాంతి భద్రతల పరిరక్షణపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగలను



పరస్పర గౌరవంతో జరుపుకోవడం సమాజంలో ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.పండుగ రోజుల్లో ఎలాంటి అపోహలు,వదంతులు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.అనుమానాస్పద సమాచారం గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అధికారులకు తెలియజేయాలని కోరారు.ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు.పండుగ రోజుల్లో ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు పోలీస్ శాఖ చర్యలను అభినందిస్తూ,శాంతి భద్రతలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు.సమావేశంలో ఇతర పోలీస్ అధికారులు కూడా పాల్గొని తమ తమ సూచనలు వెల్లడించారు.జిల్లాలో శాంతి,సామరస్య వాతావరణం కొనసాగేందుకు పోలీస్ శాఖ,ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాటించ వలసిన వారికి నిబంధనలను వివరించి,వారి నుండి సలహాలు కూడా స్వీకరించటం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాదు ఎ.సి.పి ఏ.ప్రకాష్,ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్,వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ రఘుపతి,రూరల్ సి.ఐ లు శ్రీనివాస్,సతీష్ కుమార్,ధర్పల్లి సి.ఐ భిక్షపతి,ఎస్.ఐ లు,ముస్లిం మత పెద్దలు ఖురేషిలు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో బీజేపీ డబుల్ సంబరాలు - డీకే అరుణమ్మ బర్త్‌డే, ఎన్నికల విజయోత్సవాలు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు, ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా డీకే అరుణమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాన్ని సంబరంగా మార్చుకుంటూ అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి విజయోత్సవాలు జరిపారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో పార్టీ విజయం సాధించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.మండల పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పసుల నర్సింహ యాదవ్, రొల్లు రఘురాం గౌడ్, సిలివేరు లింగయ్య, తలసాని పాండురంగ రెడ్డి, తట్టేపల్లి నరసింహ, పాలది శ్రీనివాస్, జెట్టూరి గోపాల్ రెడ్డి, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కడియాల అంజయ్య, కృష్ణ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను రాజకీయం చేయడం తగదు

**ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్**
**నీలం వెంకన్న కుటుంబానికి అండగా ఉంటాం**
**ప్రభుత్వ సహాయం త్వరగా అందేలా చూస్తాంద. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్**



మహబూబాబాద్, మే 4 (నేటి శుభోదయ) :ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన మరణాలను కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేయడం సిగ్గుచేటని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ మండిపడ్డారు. కురవి మండలం సుదనపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన రైతుకూలి నీలం వెంకన్న భౌతికకాయాన్ని సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు ఈ రోజు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మృతుడు వెంకన్న కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన ఎక్స్‌గ్రేషియా, ఇతర ప్రయోజనాలు అత్యంత వేగంగా అందేలా చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. కంటతడి పెట్టిన నెహ్రూ నాయక్: అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో వారి బాధను చూసి ఆయన కంటతడి పెట్టుకున్నారు. మృతుని కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి, మనోధైర్యాన్ని నింపారు. పేద కుటుంబానికి అండగా నిలవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. రైతన్నలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, నాయకులు, తదితరులు ఉన్నారు.



## ప్రజావాణికి 89 అందిన ఫిర్యాదులకు పరిష్కరం:జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి



రంగారెడ్డి,మే 4(నేటి శుభోదయ):ప్రజావాణికి(89)ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖలు 24,ఇతర శాఖలు 65,మొత్తం 89 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ..ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో



విజయవంతంగా నిర్వహించాలని,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (ఒవ.ఎవఅంబం.ప్రశీజ.ఱఅ) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని,ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈ స్వీయగణన కార్యక్రమం మే 10 వరకు జరుగుతుందని,ప్రతి ఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలని అన్నారు.స్వీయ గణనలో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చన అద్భుత ప్రతిభ...
## 547 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం



కేశంపేట, నేటి శుభోదయ: పీఎంఎస్రీ జెడ్పిహెచ్ఎస్ కొత్తపేట పాఠశాలలో పదవ తరగతి వార్షిక ఫలితాలు విశేషంగా నిలిచాయి. ఈ సంవత్సరం పాఠశాల 93% ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఇంగ్లీషు మీడియంలో ఎస్ అర్చన 547 మార్కులతో కేశంపేట మండలంలో ద్వితీయ స్థానాన్ని సంపాదించడంతో పాటు పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. కే సౌభాగ్య 538 మార్కులతో ద్వితీయ స్థానం, వి అనుష 534 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.అదేవిధంగా తెలుగు మీడియంలో ఎస్డి సానియా 469 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం మరియు పాఠశాలలో ప్రథమ స్థానం సాధించింది. వెన్నెల 459 మార్కులతో ద్వితీయ స్థానం, పి సింధు 457 మార్కులతో తృతీయ స్థానం పొందారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల శ్రమను ప్రతిబింబిస్తున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి శ్రీ ఎం చంద్రశేఖర్ , కొత్తపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి పట్లూరి హైమావతి జగదీశ్వరప్ప, పంచాయతీ సభ్యురాలు అనూష విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. వారికి సర్టిఫికెట్లను భద్రపరచుకునే ఫైళ్లు మరియు పెన్నులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కే హరికృష్ణ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

## నిజామాబాదులో బ్యాంకు మేనేజర్లు,బంగారు దుకాణాలు,ఏటీఎం సెంటర్లు,ఫైనాన్షియర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీసు కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :ఆదివారము నాడు కరీంనగర్ జిల్లాలో బంగారం షాపులో జరిగిన దొంగతనం నేపథ్యంలో నిజామాబాద్లో భద్రతా అంశాలపై కీలకంగా దృష్టి సారిస్తూ నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు,బంగారు దుకాణాల యాజమాన్యంతో,ఏటీఎం సెంటర్లు,ఫైనాన్షియర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.నిజామాబాదు జిల్లాలో 44వ జాతీయ రహదారి,నిజామాబాద్ బార్డర్లో మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున ప్రతి ఒక్కరు అలర్ట్ గా ఉండాలని తెలియజేశారు.నేరస్తులు జిల్లాలోనికి ప్రవేశించి ఇలా వచ్చి అలా వెళ్లే ఆస్కారం ఉన్నందున అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో నగరంలో పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలు,బంగారం కొనుగోలు--అమ్మకాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ వివరించారు.ముఖ్యంగా బ్యాంకులు,జువెలరీ షాపుల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం,అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం,సెక్యూరిటీ గార్డులను నియమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.రాత్రి వేళల్లో పహారా బలపరచడం,నగదు,బంగారం రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.బ్యాంకు మేనేజర్లు,దుకాణ యజమానులు కూడా పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేసి భద్రతను మెరుగుపరచడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం ద్వారా నగరంలో చోరీలు,దోపిడీలు వంటి నేరాలను నివారించడంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.సమన్వయ సమావేశం నిర్వహించి,వారి వారి బ్యాంకు లలో,ఎటిఎం లలో,బంగారు షాప్ లలో భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసు కొని,తగు సూచనలు ఇచ్చారు.భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ఏ.ప్రకాష్,నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాసరాజ్,వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి,నిజామాబాదు రూరల్ సిఐ సతీష్ కుమార్,ఎస్హెచ్ఓలు,ఎస్సైలు,సిసిఆర్బి సిఐ అంజయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్,నిజామాబాద్ గోల్డ్,సిల్వర్ మార్చెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.లక్ష్మి కాంత్,గోల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్,ఏటీఎం సెంటర్ల అధికారులు,ఫైనాన్స్ అధికారులు పాల్గొనడం జరిగింది.



# అడుగు అడుగున వైద్యుని నిర్లక్ష్యం

### - నిండు ప్రాణానికి 5 లక్షల ఖరీదు
### ఖమ్మంలో ఆర్కా హాస్పిటల్ నిర్వాకం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యమే కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు వారి నిర్లక్ష్యం కారణంగానే నిండు ప్రాణం బలి అయిన సంఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. ఖమ్మం నగరంలోని ఎన్ ఎస్టీ రోడ్డులో ఉన్న ఆర్కా హాస్పిటల్ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా రోగి మృతికి పరిహారంగా రూ.5లక్షలు చెల్లించి చేతులు దులిపేసుకున్న ఘటన సోమవారం ఖమ్మంలో చోటు చేసుకుంది. కుటుంబికులు తెలిపిన వివరాల ప్రకారం...తిరుమలాయ పాలెం



మండలం హైదర్ సాయి పేట కు చెందిన చింతమల్ల మమత(28) బ్రెస్ట్ క్యాన్సర్ తో ఆర్కా ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యింది.రోగి బాడీలోని పలుచోట్ల చర్మాన్ని కోసి పోస్టుమార్టం చేసినట్లుగా వైద్యుడు ట్రీట్మెంట్ చేసి నిండుప్రాణాన్ని బలిగొన్నాడని



ఆరోపించారు. మృతురాలి 4 నాలుగేళ్ళ కొడుకు,మూడేళ్ళ పాపా,భర్త ఉన్నారు.మృతురాలి చావుకు కారణమైన వైద్యుడిపై,హాస్పిటల్ మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని కుటింబికులు ఆందోళన



చేపట్టారు. కుటింబికుల ఆందోళనతో దిగివచ్చిన హాస్పిటల్ మేనేజ్మెంట్ మృతురాలి చావుకు రూ.5 లక్షలు చెల్లించి, తప్పును కప్పిపుచ్చుకోవడంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఖమ్మం టూ టౌన్ పోలీసులు ఎలాంటి వివాదం చోటు చేసుకోకుండా హాస్పిటల్ వద్ద బందోబస్తు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా ఈ వార్త ను బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆసుపత్రి యాజమాన్యం తీవ్ర ప్రయత్నాలు చేశారు. చివరకు ఓ వ్యక్తి మధ్యవర్తిత్వం చేసి జర్నలిస్టులను, రాజకీయ నాయకులను, ఇతరులను సమన్వయం



చేసి ఎలాంటి ఘర్షణ లేకుండా చేశారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇంతా జరిగిన ఖమ్మం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం మత్తు నిద్ర పోతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే ఆసుపత్రి యాజమాన్యం తోపాటు, వైద్యుని పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కి ఖానామెట్ చెరువు కబ్జా పై సిపిఐ నేతల ఫిర్యాదు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 7లో గల 6.05 ఎకరాల చెరువు స్థలాన్ని కూకట్ పల్లి సర్వే నెంబర్ల పేరుతో కబ్జా చేసి సెల్లార్ తొవ్వుతున్న ఎన్వీఎన్ కన్స్ట్రక్షన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు ఐదు రోజులు ఆగితే చెరువు స్థలములో బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తాయి. ఇప్పటికే చెరువును ఎన్వీఎన్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని, ఈదులకుంట చెరువు స్థలంలో షరవేగంగా సెల్లార్ తవ్వేస్తున్నారు. అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవుతున్నారు. గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ చెరువును సందర్శించి ఇది ఈదులకుంట చెరువేనని డిక్లేర్ చేశారు. ఖానామెట్ సర్వేనెంబర్ 7లో ఉన్న 6 ఎకరాల 5 గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని ఈదులకుంట చెరువుగ పేర్కొటు రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జా నుండి కాపాడాలంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు ప్రజలు. దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడు సార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు. అప్పటికి చెరువు చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను పరిశీలించిన ఆయన తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. చెరువులు కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామ కృష్ణ, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె చందు యాదవ్, కె వెంకట స్వామి, కె కాశీ, బి నారాయణ, జెట్టి శ్రీనివాస్, రఘు లు తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.

## స్వేరో రూపాంతర్ కార్యక్రమంలో అరెస్పీ

### రాచమల్ల పెంటమ్మ జ్ఞాపకార్థం మొక్కను నాటిన డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



రాజేంద్రనగర్,మే 4(నేటి శుభోదయ):స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో సీనియర్ స్వేరో,బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్లు 118,119ల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ తల్లి కీ.శే.రాచమల్ల పెంటమ్మ జ్ఞాపకార్థం "స్వేరో రూపాంతర్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్వేరో నెట్వర్క్ ఫౌండర్ డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పెంటమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం వారి జ్ఞాపకార్థం మొక్కను నాటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..సమాజంలో సేవా భావం కలిగిన వ్యక్తులను ఎప్పటికీ మరవలేమని అన్నారు.స్వేరోలు సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని,సేవా కార్యక్రమాల ద్వారా మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులను పరామర్శించి,పెంటమ్మ సేవలను స్మరించుకున్నారు.కుటుంబ సభ్యులందరికీ పండ్లు,మజ్జిగ అందించి సంఘీభావం తెలిపారు.ఇలాంటి సందర్భాల్లో మద్యం వంటి అనారోగ్యకరమైన అలవాట్లకు



దూరంగా ఉండి,నిరాడంబరంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ స్వేరో రూపాంతర్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్వేరో నాయకులు లక్నపూర్ శ్రీనివాస్,మైలారం జగన్,సుధాకర్,పైలాన్ కృష్ణ, కంధికంటి విజయ్ కుమార్,చిన్నగండు భాస్కర్,కర్రెశ్రీశైలం,ఎడ్లకాడి సూర్యం,స్వేరో చాయ్వాలా రంజిత్,విద్యార్థి నాయకుడు నవీన్ పాల్గొన్నారు.అలాగే స్థానిక బీఆర్ఎస్ నాయకులు శంషాబాద్



జిహెచ్ఎంసి కొత్వాలుగూడ డివిజన్ అధ్యక్షుడు కోనమొల్ల శ్రీనివాస్,శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్,రాచమల్ల రమేష్,బక్క శ్రీకాంత్,రాచమల్ల నర్సింహ, కుమ్మరి అర్జున్,బాలరాజ్ గౌడ్,చరణ్,పెడిరిపాటి సుధాకర్ గౌడ్,శేఖర్,ఎమ్మార్పీఎస్ నాయకుడు రాచమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్వేరో నాయకులు,యువత,కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని జిల్లా ఉప వైద్యాధికారులు,ప్రోగ్రాం అధికారులు,ఇతర అధికారులతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై డాక్టర్ బి రాజశ్రీ తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ..అధికారులు అందరూ సమయపాలన పాటిస్తూ కిందిస్థాయి సిబ్బంది సమయపాలనలో పాటించేలా చూడాలన్నారు.ఆరోగ్య ఉప కేంద్ర స్థాయిలో,పిహెచ్సి స్థాయిలో రికార్డులు,రిజిస్టర్లు అందుబాటులో ఉండాలన్నారు.జిల్లా స్థాయిలో జరిగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నింటిని ప్రోగ్రాం అధికారులు జిల్లా ఒక వైద్యాధికారులు హాజరు కావాలన్నారు.డిప్యూటీ డిఎంహెచ్వోలు,ప్రోగ్రాం అధికారులు ఆరోగ్య ఉప కేంద్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు.హెచ్ పి వి వ్యాక్సినేషన్ ఇంకా ప్రారంభించనీ మాలపల్లి, సాలూర,పెగడపల్లి,రాకాసిపేట్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హులైన బాలికల తల్లిదండ్రులకు అవగాహన కలిగించి హెచ్పీవీ టీకాలను ఇవ్వలన్నారు.జిల్లాలో మీజిల్స్ రూబెల్లా కేసులు నూతనంగా 13 వచ్చాయని అక్కడ సర్వే నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.కిశోర బాలికలకు ఈనెల రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు స్నేహ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ వారి సహాయంతో చేపట్టే వేసవికాల శిబిరాల్లో భాగంగా ఆరోగ్య అవగాహన,చికిత్స కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జీవన శైలి వ్యాధుల పరీక్షలను కేంద్రాల వారీగా పూర్తిచేసే లైన్ లిస్టు తయారు చేయాలన్నారు.కుటుంబ నియంత్రణ తాత్కాలిక,శాశ్వత లక్ష్యాలను ఆరోగ్యఉప కేంద్రాల వారిగా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నిర్ణయించి ఇవ్వాలని తెలియజేశారు.పర్యవేక్షణ అధికారులందరూ ఉపకేంద్రస్థాయిలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయిలో ఆరోగ్య సేవలను,రిపోర్టులను,రికార్డుల జాబితాను లక్ష్యాలకు అనుగుణంగా సవరిస్తూ పర్యవేక్షించాలన్నారు.ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.లక్ష్యాలు చేయరని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాకాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో
## బీజేపీ విజయం పట్ల లీగల్ సెల్ న్యాయవాదుల విజయోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 04 నేటి శుభోదయ :పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రలలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ఎన్డిఎ కూటమి ఘన విజయం సాధించడం పట్ల సోమవారం రోజు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట లీగల్ సెల్ న్యాయవాదులు టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంచుకుని ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ....పచ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలకు విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపడుతున్నటువంటి అభివృద్ధికి ప్రజలు బీజేపీకి మరొకసారి పట్టం కట్టిన ప్రజల విశ్వాసాన్ని పొందినట్లుగా భావిస్తున్నామని,తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినప్పటికీ ప్రజల విశ్వాసాన్ని పొందలేదని అవినీతి అరాచక పాలనను ఓటు బ్యాంకు రాజకీయాలకు బెంగాల్ ప్రజలు చరమ గీతం పాడి అభివృద్ధిని ఆకాంక్షించి ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని,ఈ విజయం ప్రజలకి అంకితం చేస్తున్నామని నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం దేశంలో దేశభద్రత దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని మరోసారి అస్సాం రాష్ట్ర ప్రజలు అభివృద్ధికి మరోసారి బిజెపికి పట్టంకటడం హర్షదాయకమని అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాల ఈ విజయాలతో ప్రజలు బిజెపి పట్ల విశ్వాసాన్ని రుజువు వ్యక్తం చేస్తున్నారన్నారు.ఆ రాష్ట్రల ప్రజలకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ న్యాయవాదులు పడిగేల వెంకటేశ్వర్,చింతకుంట సాయి రెడ్డి,బిట్ల రవి,ఎర్రం విఘ్నేష్,సుభాష్ రెడ్డి,మాణిక్ రాజ్,నరేందర్ రెడ్డి,మద్దేపల్లి శంకర్,శరత్ చంద్రా,కార్తీక్,శ్రీనివాస్ వర్మ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 3 రాష్ట్రాలలో బీజేపీ విజయం చారిత్రాత్మకం

### -వెంకటాపూర్ లో బనసంచ కాల్చి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు

నేటిశుభోదయ:తలకొండపల్లి పశ్చిమ బెంగాల్లో బీజేపీ విజయం సాధించడంపై వెంకటాపూర్ గ్రామంలో సంబరాలు చేసుకున్న కార్యకర్తలు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో వివిధ రాష్ట్రాలలో బీజేపీ విజయం చారిత్రాత్మకమని వెంకటాపూర్ బీజేపీ గ్రామ అధ్యక్షుడు మొగిలి శెట్టి శివ అన్నారు.ఈ సందర్భంగా శివ,వార్డు సభ్యుడు మల్లేష్,మొగిలి శెట్టి మహేష్ మాట్లాడుతూ..పశ్చిమ బెంగాల్లో బీజేపీ విజయం సాధించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ విజయం చారిత్రాత్మకమని మోదీ అన్నారు.ఎన్నికల్లో గెలిచిన ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ మూడింట విజయం సాధించింది. అసోం, పుదుచ్చేరిలో బీజేపీ కూటమి గెలిచింది.వీటితోపాటు పశ్చిమ బెంగాల్లో గెలవడం బీజేపీకి భారీ ప్రోత్సాహాన్నిచ్చింది.2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, అసోం ప్రజలు మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించారని మోదీ అన్నారు.బెంగాల్లో సాధించిన విజయం..ఎన్నో ఏళ్లుగా కార్యకర్తలు సాగించిన పోరాటానికి ఫలితం అన్నారు. కార్యకర్తలు లేకుంటే విజయం సాధ్యమయ్యేది కాదని చెప్పారు. బెంగాల్ ప్రజల కోసం, వారి ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చడం కోసం బీజేపీ అన్నివిధాలుగా తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని, వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మల్లేష్ ముదిరాజ్,మొగిలి శెట్టి మహేష్,పవన్,హరీష్,శివ,ఢిల్లీ లక్షనారయణ,కృష్ణయ్య, రాములు, చెన్నయ్య, గ్రామ పెద్దలు,కార్యకర్తలు పాల్గొన్నారు.